


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 4 ఏప్రిల్ 2025 14 పేజీలు


# మీ సేవా కేంద్రాల్లో నిలువు దోపిడి




సూర్య ఎండపల్లి

- మీ సేవలో లోపించిన' సేవ '
- ధనార్జనే ధ్యేయంగా మీ సేవ కేంద్రాలు
- అధికారుల పర్యవేక్షణ కరువు
- ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, నిర్వాహకుల అక్రమ వసూళ్లు

ప్రజలకు ప్రభుత్వ సర్వీసులను పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాలు అవినీతి అక్రమాలకు నిలయంగా మారాయి. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా నేరుగా తమకు సంబంధించిన ధ్రువపత్రాలను తీసుకునేందుకు ఈ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా ఉండాల్సిన మీసేవ కేంద్రాలు అక్రమ వసూళ్లకు వేదికగా మారాయి. ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే రెట్టింపు ధరను మీ సేవ కేంద్ర నిర్వాహకులు వసూలు చేస్తూ ప్రజలను లూటీ చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు జిరాక్స్‌లు, స్కానింగ్ ల, పేరుతో అందినకాడికి దండుకుంటున్నారు. 2లో

## పెండింగ్ అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి

- పోస్టుల భర్తీలో రిజర్వేషన్ తప్పనిసరి
- సివిల్ రైట్స్ డే ద్వారా అవగాహన కల్పించాలి
- సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే చర్యలు
- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

సూర్య కరీంనగర్ ప్రతినిధి

వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను ఈ నెల 30 లోగా పరిష్కరించాలని, ఉద్యోగ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, జిల్లా అధికారులతో ల్యాండ్, ప్రభు త్వ సేవలు, అట్రాసిటీ తదితర అంశాలపై కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ (మిగతా 2లో)



## త్వరలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభం

- మాతా శిశు ఆసుపత్రికి చేరుకున్న 35 లక్షల విలువ గల పరికరాలు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

త్వరలోనే పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. మాత శిశు సంరక్షణ కేంద్రంలో నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు వచ్చిన పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. ఐఓసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (మిగతా 2లో)



## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌లో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- ప్రతి రోజు ఇందిరమ్మ ఇండ్ల పురోగతి అప్ డేట్ చేయాలి
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కావలసిన పేదలు జిల్లా వెబ్సైట్ నందు ఏప్రిల్ 13 లోగా దరఖాస్తు చేసుకోవాలి
- ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

సూర్య రాజన్న సిరిసిల్ల.

2లో



# మీ సేవా కేంద్రాల్లో నిలువు దోపిడి

**సూర్య ఎండపల్లి**

ప్రజలు మీసేవా కేంద్రాల్లో గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది ఎండ పల్లి మండలంలోని మీసేవా కేంద్రాల్లో అక్రమ వసూళ్ల బాగోతం. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను సులువుగా అందించేందుకు అప్పటి ప్రభుత్వం మీ సేవా కేంద్రం ఏర్పాటు చేసింది.

### అసలు ధర కంటే రెట్టింపు వసూళ్లు...

మీ సేవా కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే రెట్టింపు నగదును బహిరంగంగానే ఎలాంటి జంకు లేకుండా వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ తదితర ధ్రువీకరణ పత్రాలకు ప్రభుత్వ నిబంధన ప్రకారం 45 రూపాయలు వసూలు చేయాల్సి ఉంది. అయితే మీ సేవా కేంద్రంలో ఈ సర్టిఫికెట్లకు ఒక్కోదానికి బహిరంగంగానే 50 నుండి వంద రూపాయలు వసూలు చేస్తున్నారు.. అంతేకాకుండా జిరాక్స్ ల పేరిట మరికొంత నగదును తీసుకుంటున్నారు. ఇదే కాకుండా ఈసీ, రిజిస్ట్రేషన్, బర్త్, డెత్ సర్టిఫికెట్, 1.బి లాంటి పలు రకాల సర్వీసులకు రెట్టింపు ధర కంటే ఎక్కువ ధరను వసూలు చేస్తున్నారు. ఈ వసూళ్లు అన్ని బహిరంగంగానే జరుగుతున్నా అధికారులకు మాత్రం కనిపించడం లేదు. సంబంధిత అధికారులు మీసేవా కేంద్రాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు.

### సర్వీస్ ధరల పట్టిక ఎక్కడా...

మీ సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా సర్వీసులకు సంబంధించిన ధరల పట్టికను ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే స్పష్టమైన సమాచారంతో ధరల పట్టికను ఏర్పాటు చేయలేదు.

### ఆన్లైన్ చేయకుండానే దరఖాస్తులు స్వీకరణ...

మండలంలోని మీ సేవ కేంద్రాల్లో ప్రజల దరఖాస్తుల ఆన్లైన్ చేయకుండానే నగదు తీసుకుని అక్కడ సిబ్బంది సేకరిస్తారు. ఆ దరఖాస్తులను తమకు ఖాళీ సమయం ఉన్నప్పుడు ఆన్ లైన్ లో పొందుపరుస్తామని ప్రజలకు చెప్తారు. అయితే ప్రజలకు ప్రత్యామ్నాయం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తుల ఇచ్చి వెళ్తున్నారు. తీసుకున్న అనేకమంది దరఖాస్తులు మీసేవా కేంద్రాల్లో కనిపించుకుండాపోతున్నాయి. అనేకమందికి సంబంధించిన దరఖాస్తులు ఆన్లైన్ చేసేటప్పుడు సంబంధిత దరఖాస్తుదారు లేకపోవడంతో తప్పులు తడకగా ఆన్ లైన్ లో పొందుపరుస్తున్నారు. దీంతో ధ్రువీకరణ పత్రాల పై పేర్లు స్పెల్లింగ్ మిస్టేక్ ఉండటంతో ఆ ధ్రువీకరణ పత్రాలు నిరుపయోగంగా మారుతున్నాయి. ఈ కేంద్రాలకు వెళ్లే ప్రజలను చిన్న చూపు చూస్తూ అసహి చు,కుంటున్నా సందర్భాలు అనేకమున్నాయి. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగుల కొరకు ప్రవేశపెట్టిన పథకం, మీ సేవలో అక్రమ వసూళ్లు వర్షం కురిపిస్తుంది, సామాన్య ప్రజలకి ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్షగా మిగిలిపోయే అవకాశం ఉంది, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న మీసేవా కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వ అన్ని రకాల సేవల్ని మీ సేవలో కాకుండా ప్రజలందరూ వివిధ పథకాలపై అవగాహన పొందేలా, వినియోగించుకునేలా ప్రత్యేక యాప్ ని ప్రభుత్వం రూపొందించి, అటు సామాన్య ప్రజలకు, సేవల్ని అందే విధంగా చూడాలని, మీసేవ నిర్వాహకుల అక్రమ వసూళ్లను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌లో వేగం పెంచాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ లో వేగం పెంచి సకాలం లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, గ్రౌండ్ అయిన ఇండ్లు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,పైలెట్ గ్రామాలలో మంజూరు చేసిన 1023 ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని,ఏప్రిల్ 7 వరకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో మార్కింగ్ పూర్తి కావాలని, బేస్మెంట్ లెవెల్ లో పూర్తి చేసిన వారికి త్వరగా పేమెంట్ చేస్తామని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను తనకు అప్ డేట్ చేయాలని,పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓ, ఎంపీడీఓ లో సహాయం తీసుకుని పనులు గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. జిల్లాలో ఇల్లంతకుంట మండలంలోని ఓబులాపూర్ ముస్తాబాద్ మండలంలోని గూడెం, కొండాపూర్, తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల,గంభీరావుపేట్, సిరిసిల్ల అర్బన్ గ్రామాలలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కావలసిన వారు జిల్లా వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in/ నందు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జత చేస్తూ ఏప్రిల్ 13 లోగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఇన్చార్జి ఆర్.డి.ఓ. రాధభాయి, పి.డి. హౌసింగ్ శంకర్, డి.ఈ.లు ఏ.ఈ.లు, పంచాయితీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి

(మొదటి పేజి తరువాయి)

బక్కి వెంకటయ్య మాట్లా డుతూ వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను ఈ నెల 30 లోగా పరిష్కరించాలని అన్నారు. అట్రాసిటీ కేసులు కోర్టులో నిల బడే విధంగా బలమైన సాక్ష్యాలను పోలీసులు సమర్పించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని కోరారు. కోర్టు స్థాయిలో పెండింగ్లో ఉన్న కేసులపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమీక్షించి త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అన్నారు. అట్రాసిటీ కేసుల్లో వైద్య ఆరోగ్య శాఖ నుండి పెండింగ్ లో ఉన్న అవసరమైన వైద్య నివేదికలు వెంటనే పంపాలని ఆదేశించారు. కులం సర్టిఫికెట్ సమర్పించని కారణంగా పెండింగ్లో ఉన్న కేసులకు సంబంధించి వెంటనే సంబంధిత సర్టిఫికెట్ జారీ చేయాలని తహసిల్దార్లకు సూచించారు. రెవెన్యూ శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న భూమి సంబంధిత కేసులను ఈ నెల 30లోగా పరిష్కరించాలని ఆర్డీవోలను ఆదేశిం చారు. అంబేద్కర్ విద్యా నిధి పథకం కోసం ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా అవగాహన కార్య క్రమాలు



నిర్వహించాలని సూచించారు. జిల్లాలో కులాంతర వివాహ ప్రోత్సా హకాలకు కావలసిన బడ్జెట్ వివరాలు సమర్పిస్తే ప్రభుత్వా నికి నివేదిస్తామని తెలిపారు.ఔట్సోర్సింగ్ ఏజెన్సీ లోను ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించినా, ఇతర కార్య క్రమాలకు మళ్లించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉద్యో గాల భర్తీలో, ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరిగా పాటిం చాలని, రిజర్వే షన్ రిజిస్టర్ ను తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రతి నెలా గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించి గ్రామస్తులందరిని చైతన్య పరచాలని సూచిం చారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాస్థాయి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని, ఈ సమావేశానికి జిల్లాస్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, ఎజెండా తమకు పంపించాలని అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఏవైనా వస తులు, సౌకర్యాలు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అవలంబించాలని, ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలని పోలీసు శాఖకు సూచిం చారు. కరీంనగర్ బాలసదనంలో పెరిగిన అనాథ ఎస్సీ యువతికి వివాహం జరిపించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని, జిల్లా సంక్షేమ అధికారి సబితను ప్రత్యేకంగా అభినందించారు. వివిధ శాఖల వారీగా ఎస్సీ, ఎస్టీ నిధుల కేటాయింపు, ఉద్యోగాల భర్తీ తదితర అంశాలను సమీక్షిం చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, ఆర్డీవోలు జిల్లా స్థాయి అధికారులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభం

(మొదటి పేజి తరువాయి)

(సిఎస్ఆర్) క్రింద వార్మర్స్ ,డబుల్ సర్ఫర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్ ,సక్షన్ అపారేటస్, బబ్ల్ సి పాప్ ,వెంటిలేటర్ ఇన్ఫ్యూశాన్ పంప్ ,సిరంజ్ పంప్ పోర్టబుల్ %శ% రే వంటి పరికరాలను అందించారని కలెక్టర్ తెలిపారు.నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు అవసరమైన 35 లక్షల విలువ చేసే వివిధ వైద్య పరికరాలు మాత శిశు ఆసుపత్రికి చేరుకున్నాయని, వీటిని త్వరగా అమర్చి నవ జాత శిశు కేంద్రం ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలో శానిటేషన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పిల్లల వైద్య నిపుణులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రాజ్యాంగ చైతన్య యాత్ర

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



ఎఐసిసి ఆదేశాల మేరకు తిమ్మాపూర్ మండలంలో జై బాబు జై భీమ్ జై సంవిధాను అభియాన్ కార్యక్రమం ఇన్చార్జి ఎస్ కే సిరాజ్ ఆధ్వర్యంలో జుగుండ్ల గ్రామం నుండి రామ్ హనుమాన్ నగర్ అక్కడి నుండి వచ్చునూరు గ్రామాలలో రాజ్యాంగ చైతన్య యాత్ర ప్రారంభించడం జరిగి ంది.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండలం ఇంచార్జ్ మామిడి అనిల్ కుమార్ , మండలాధ్యక్షులు మొరపల్లి రమణారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్ సీనియర్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పులేటి సతీష్, బండిపెల్లి బాలయ్య, వడ్లకొండ తిరుపతి గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రెడ్డిగానీ రాజు మహమ్మద్ హసన్,తాజా మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ అనుమానాస్పద మృతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అనుమానాస్పద స్థితిలో ఆర్టిజన్ ఉద్యోగి మృతి చెందిన ఘటన గురువారం ఉదయం పెద్దపల్లి పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పట్టణం లోని మారుతి నగర్ కు చెందిన ఒడ్డబోయిన రాజ్ కుమార్ ముత్తారం మండలం ఖమ్మం పల్లి సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నాడు. రాజ్ కుమార్ కు భార్య స్వాతి ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు. అయితే దంపతులిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతూన్న నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున తన ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెంది ఉండడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు . మృతదేహంపై పలుచోట్ల గాయాలు ఉండడంతో రాజ్ కుమార్ మృతి పై అనుమానాలు ఉన్నట్లు మృతుడి తల్లి సాంబ లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు

# గుండెపోటుతో యువకుడి హఠాన్మరణం

## శోక సంద్రంలో కుటుంబ సభ్యులు...

**సూర్య కోనరావుపేట,**



పండగను కుటుంబసభ్యులతో జరుపుకోవాలని గల్ఫ్ నుండి వచ్చిన ఓ యువకుడు గుండెపోటుతో హఠాన్మరణం చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ...రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని మహమ్మద్ షాదుల్లా (35)అనే యువకుడు గత వారం రోజుల క్రితమే బెహరాన్ దేశం నుండి ఇంటికి తిరిగి వచ్చాడు. రంజాన్ పండుగను జరుపుకున్న రెండు రోజుల్లోనే బుధవారం రాత్రి షాదుల్లాకు గుండెపోటు రావడంతో ఇంటిలోనే అక్కడికక్కడే కుప్పకూలాడు.గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు షాదుల్లా అప్పటికే మృతి చెందాడని తెలపడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.మృతుని సోదరుడు గత పది నెలల క్రితమే మరణించాడు. అంతలోనే తమ్ముని మరణంతో ఆ కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా మృతునికి భార్య షాహ్నాజ్, తల్లి అజీదా లు ఉన్నారు.రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పెంతల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజీమ్ పాషా,భాషెట్టి నాగరాజు, గ్రామస్తులు కోరుతున్నారు.

### దేశంలో ఎక్కడా లేనివిధంగా

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది

**- కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు**

**- సన్న బియ్యం పక్కదారి పట్టకుండా రెవెన్యూ సివిల్ సప్లై పోలీస్ శాఖ బాధ్యత తీసుకోవాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**సూర్య బోయినపల్లి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బోయిన్పల్లి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝతో కలిసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని అందజేశారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పూల బొకే ఇచ్చి శాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మొదట జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంచి ఆహారాన్ని అందించాలని ఉద్దేశంతో సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. మండలంలో మొత్తం 33, 141 మంది లబ్ధిదారులు ఉన్నారని ప్రతి లబ్ధిదారులు





సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సన్న బియ్యం పక్కదారి పట్టకుండా రెవెన్యూ సివిల్ సప్లై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం, రెండు లక్షల రుణమాఫీ, ఉచిత కరెంటు తదితల పథకాలు ఇస్తుందని గత పదేళ్ల ప్రభుత్వంలో దొడ్డు బియ్యాన్ని ఎవరు తినలేక అమ్ముకున్నారని అన్నారు. సన్న బియ్యంను లబ్ధిదారులు చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. గతంలో సీఎం కేసీఆర్ వరి వేస్తే ఉరి అన్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని ఇది బి ఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. అనంతరం 40 మంది లబ్ధిదారులకు 10 లక్షల 44,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, తాసిల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో జయశీల, ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## బోయిన్పల్లిలో షార్ట్ సర్క్యూట్తో దగ్ధమైన పూరిగుడిసె

**- చలించిపోయిన ఎమ్మెల్యే**

**- తక్షణ సాయం కింద 5000 అందజేత**

**- 50,000 ఎక్షగ్రెసియ ప్రకటించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**సూర్య బోయినపల్లి**




మండల కేంద్రంలోని టేకు శంకరయ్య పద్మ దంపతులు ఇల్లు లేక పూరి గుడిసె వేసుకొని జీవిస్తున్నారు. గురువారం ఉదయం షార్ట్ సర్క్యూట్ వల్ల పూరిగుడిసె మొత్తం అంటుకొని ఇంట్లో ఉన్న వస్తువులు ఫ్యాన్, బీరువా, మంచాలు తదితర వస్తువులు మొత్తం దగ్ధం కాగ బీరువాలో దాచుకున్న నగదుతో పాటు బంగారు వెండి ఆభరణాలు, దుస్తులు మొత్తం దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దగ్ధమైన పూరిగుడిసెను పరిశీలించి తక్షణ సాయం కింద 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం బోయిన్పల్లి మండల కేంద్రంలో బియ్యం పంపిణీకి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝను తీసుకొని వచ్చి వారి స్థితిగతులను వివరించడంతో వెంటనే జిల్లా కలెక్టర్ 50 వేల ఎక్స్గ్రేషియాను ప్రకటించారు. ఈ సందర్భంగా బాధితురాలు పద్మ మాట్లాడుతూ పేద కుటుంబమైన మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. చొప్పదండి ఎమ్మెల్యే తక్షణ సాయం ఇవ్వడంతో పాటు మాట ఇచ్చిన ప్రకారం జిల్లా కలెక్టర్ ను తీసుకోవడంతో తమకు 50000 రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించడంతో చొప్పదండి ఎమ్మెల్యే మేడేపల్లి సత్యంకు, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝకు రుణపడి ఉంటామని అన్నారు.

## విద్యార్థులపై లాఠీఛార్జ్‌ని నిరసిస్తూ విన్నూత్న నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడానికి నిరాసిస్తూ జిల్లా కేంద్రంలో చేనేత చౌక్ వద్ద మోకాళ్లపై కూర్చొని సంకెళ్లతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలిపితే వారి పై లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ చెందిన 400 ఎకరాల భూమికి సంబంధించిన చెట్లను తొలగించడాన్ని నిరసిస్తూ యూనివర్సిటీ విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేస్తే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులచే లాఠీచార్జి చేయించడం దురదృష్టకరమైన సంఘటనని, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడమేనా మీ ప్రజా పాలన లక్ష్యం, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థి లోకానికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారు అన్నారు. చెట్లను నరికి వేస్తుంటే అక్కడి మూగజీవాలు తల్లఢిల్లుతున్నాయని గుర్తు చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వదిలేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మట్ట శ్రీనివాస్, ముద్దం అనిల్, కాసర్ల వినయ్, దేవరాజ్, ముజ్జు, నవీ, గణేష్, రాజు, వినయ్, నరేష్, వేణు, మోహన్, పరమేష్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- మాజీ జెడ్పిటిసి నాగం కుమార్**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో గురువారం రోజున సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ మాట్లాడుతూ మొదటి సాయుధ పోరాట యోధుడు మొట్టమొదటి అమరుడైన దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.



పోరాట యోధుల జీవిత విశేషాలను ముందు తరాలకు తెలియజేయడానికి వారి జయంతి వేడుకలను వర్ధంతి వేడుకలను ప్రతి సంవత్సరం నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో జోగాపూర్ మాజీ ఎంపీటీసీ మేకల గణేష్, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**- ధరణి దరఖాస్తులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**




జిల్లాలోని పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ధరణి దరఖాస్తులపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా తహసిల్దార్, ఆర్డిఓ, అదనపు కలెక్టర్ వివిధ స్థాయిల్లో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 13 మండలాల్లో మొత్తం 331 ధరణి దరఖాస్తుల తహసిల్దార్ వద్ద, 61 ఆర్డిఓ వద్ద, 16 అదనపు కలెక్టర్ వద్ద పెండింగ్ ఉన్నాయని అన్నారు. జిల్లాలో మొత్తం పెండింగ్ ఉన్న 408 ధరణి దరఖాస్తులను వారం రోజుల లోపు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో అధికంగా ధరణి దరఖాస్తుల పెండింగ్ లేనందున పూర్తి స్థాయిలో డిస్పోస్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారులు రాధా భాయి, రాజేశ్వర్, అన్ని మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడి అమరుడైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు. గురువారం కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి జిల్లా కలెక్టర్‌తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రాజ మనోహర్, బిసి నాయకులు, గొల్ల, కురుమ సంఘాల నాయకులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి**

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించే జాబ్ మేళాను డిగ్రీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ వి విజయలక్ష్మి అన్నారు. ఉదయం 9:30 నుండి 10:30 వరకు రిజిస్ట్రేషన్ ఉంటాయని రిజిస్ట్రేషన్స్ తర్వాత మ్యూజిక్ బస్ వారి సహకారంతో ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని డిగ్రీ పూర్తయిన విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు.

## రేషన్ డీలర్ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం

**సూర్య బోయినపల్లి**



మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వారి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి కమిషన్ కేవలం ఒక క్వింటాలకు 140 రూపాయలు కమిషన్ ఇస్తున్నారని రేషన్ సరుకులకు పంపిణీ చేయుచున్నామని హమాలీ కర్చు, రెంటు మొదలగునవి సమస్యలు ఉన్నావని అన్నారు. రేషన్ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం సభ్యులు నరసయ్య, రాజయ్య, వెంకటరెడ్డి, నిర్మల, భాస్కర్, అమ్మాయి, మధు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శుక్రవారం 4 ఏప్రిల్ 2025


# ప్రజా సంక్షేమాన్ని చేపట్టేది కాంగ్రెస్ ప్రభుత్వం

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**సూర్య, రాయికల్**

ప్రజా సంక్షేమాన్ని చేపట్టేది కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల్ రోడ్ 1,8 వార్డులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని అందరికీ ఉన్నది కానీ సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే అన్నారు.యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ ఆహార భద్రత చట్టాన్ని రూపొందించారని,దానికి అనుగుణంగా పేద వాడికి ప్రధానంగా నిత్యవసర బియ్యం పంపిణీ అని,కొంత మంది మేము ఇంత ఇస్తున్నాం అని మాట్లాడుతున్నారని, ఎవరు ఇచ్చేది ఎంలేదని, ఎవరు ఎవరి ఇంట్లో నుండి ఇవ్వడం లేదని, భరించే ఆర్థిక భారం ప్రధానంగా మోసేది ప్రజలేనన్నారు. పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయాలన్న ఆలోచన దేశంలో ఉన్న ఏ రాష్ట్ర ప్రభుత్వానికి రాలేదనీ,కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే ఆలోచన చేసింద న్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనకు, ప్రభుత్వానికి,సిఎం రేవంత్ రెడ్డి పై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.గతంలో ఎన్టీ రామారావు రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రారంభించారని,వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా మళ్లీ రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రారంభించారన్నారు.కానీ ఇప్పుడు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపుతో మంచి ఆలోచనతో,ప్రజా వినియోగానికి సంబంధించి ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కాకుండా మధ్య దళారీ వ్యవస్థను అరికట్టే విధంగా సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మొదలు పెట్టారనీ,ఈ ఆలోచన ఈ రోజు రూపకల్పన చేసింది కాదు ఆరు మాసాల క్రితమే చేసిందన్నారు.గత ప్రభుత్వాలు కూడా ఆలోచన చేశాయి కానీ అమలు చేపట్టలేకపో యాయని,కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సన్న రకాన్ని ప్రోత్సహింప చేయాలని భావన తలంపుతోని క్వింటాల్‌కు 500 రూపాయలు ప్రోత్సాహం కల్పించబడే విధంగా ఖరిఫ్ పంటకు 1200 రూపాయల కోట్లు ప్రోత్సాహం కల్పించా రన్నారు.ఆ సేకరించిన ధాన్యం ఈరోజు బియ్యం రూపాన పంపిణీ ఆరంభం చేశారన్నారు. సన్నబియ్యం పంపిణీ అందరికీ అందేలా చూడాలని ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని రేషన్ డీలర్ సభ్యురాలుని సన్మానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన వెంటనే ఫిల్టర్ బెడ్ కి 4కోట్ల 70 లక్షలతో పాటు నియోజక వర్గంలో 3 ఫిల్టర్ బెడ్లకు 14 కోట్ల రూపాయలు మంజూరు చేయించి మరమ్మతులు ప్రారంభిం చాం అన్నారు.ఈ దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి అహింసయుత స్థాపించింది. మహాత్మా గాంధీ నిరుపేద వర్గాల హక్కులకు సంబంధించి బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రూపొందించి అమలుకు తీసుకు వచ్చారనీ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయబడాలంటే అది బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆలో చన దళితులకు గిరిజనులకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత,మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ,మహిళా కాంగ్రెస్ నాయకురాలు కడకుంట్ల వర్షిని,సామల్ల లత,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్,మండల యూత్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,జిల్లా మైనార్టీ ఉప అధ్యక్షులు మున్ను, యూత్ పట్టణ అధ్య క్షులు బత్తిని నాగరాజు,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,గడ్డం గంగారెడ్డి,ఏద్దండి దివాకర్,పొన్నం శ్రీకాంత్, భూమా గౌడ్,కోలరవి,ఆనందం, గోపాల్, నరేష్,రాకేష్ నాయక్,అశోక్,రాజీవ్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతోత్సవాలను విజయవంతం చేద్దాం

**సూర్య కోరుట్ల టౌన్**



భారత దేశ ఔన్నత్యాన్ని దశ దిశల విస్తరించి అనగారిన ప్రజల హక్కులు సాధించి దేశ పౌరుల మహోన్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయులు పూజ్య బాబు జగ్జీవన్ రామ్, మహత్మ జ్యోతిబా పూలే,డా. బి ఆర్ అంబేద్కర్ గార్ల జయంతోత్సవాలను ఘనంగా విజయవంతం చేద్దామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్,అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డిలు పిలుపునిచ్చారు.గురువారం కోరుట్లలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్,11న దేశ పౌరులకు విద్యానే ప్రధానమని తన జీవితాన్ని అంకితం చేసిన మహత్మ జ్యోతిబా పూలే,14న భారత రాజ్యాంగ నిర్మాత,విశ్వజ్ఞాని డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ సంవ త్సరం కూడా ఎలాంటి లోటు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని కోరారు.ఏప్రిల్ మాసమంటేనే మహనీయుల జన్మదినోత్సవాల పండగలని వారి విగ్రహాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వమే గ్రామ గ్రామన నెలకొల్పాలని కోరుట్లతో పాటు జిల్లాలో అంగ రంగ వైభవంగా ఉత్సవాలను జరుపుకుం దామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి,ఎన్ ఎచ్ ఎఫ్ పట్టణ అధ్యక్షులు షాహేద్ మహ్మద్ షేక్,మాదిగ కుల సంఘం అధ్య క్షులు శనిగారపు రాజేష్,కార్యదర్శి మోర్తాడ్ రాజశేఖర్,మాల సంఘం అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్,కార్యదర్శి బలిజ సంతోష్,నాయకులు సామల్ల వేణుగోపాల్,గొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ

**సూర్య మేడిపల్లి/బీమారం**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా పంపిణీ చేయని తెల్ల రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకందరికి సన్న బియ్యం పథకం అమలు చేయగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు బీమారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెం ట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజు మండలంలోని వెంకట్రావు పేట్,మన్నెగూడెం గ్రామాలలోని రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ పేదోడి కంచం లో సన్నబియ్యం అన్నం ఉండాలనే సంకల్పంతో సన్నబియ్యం పథకం అమలుచెయ్యటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ప్రెసిడెంట్‌లు కొత్తపల్లి అజయ్, గంట గంగరాజం లు,మండల మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ సయ్యద్,ఫాక్స్ చైర్మన్ కానుగంటి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉమ్మడి రవి, మండల అధికార ప్రతినిధి యెనుగంటి హరీష్,సోషల్ మీడియా బురం అరుణ్,మాజీ సర్పంచ్‌లు అంగడి ఆనంద్, లచ్చా నాయక్,దువ్వాస గంగా ధర్,తేలు నరేష్,నాయకులు నరసింగరావు,ఎండీ మబ్బుల్,పిట్టల మొండన్న, అడ్లగట్ట ప్రేమ్,చెట్పల్లీ నాగరాజు,ఉత్కము అజయ్,బక్కూరి నరేష్,ఎర్ర రవి, ముదిగొండ మహేష్,పుట్ట రాజేందర్,మహిపాల్,ప్రవీణ్, తేలు సురేష్, తిప్పిరెడ్డి రాజారెడ్డి,రాంరెడ్డి,సింగిరెడ్డి శ్రీనివాస్, ప్రసాద్, లింగారెడ్డి, బొమ్మెన ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యా లలోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,



బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనై జింగ్ సెక్రటరీ తిరుపురం రాంచంద ర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్య దర్శి బొమ్మిడి నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## ఆసియా పసిఫిక్ నేత్రవైద్యుల సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే

**జగిత్యాల ప్రతినిధి**



వృత్తిరీత్యా నేత్ర వైద్యులు అయిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురు వారం ఆసియా పసిఫిక్ నేత్ర వైద్యుల సదస్సులో పాల్గొన్నారు.ఏప్రిల్ నెల 3,4,5,6 తేదీలలో న్యూ ఢిల్లీలోని యశోభూమిలో జరుగుతున్న ఈ ఆసియా పసిఫిక్ నేత్ర వైద్యుల సదస్సులో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు. వారితో పాటు కోరుట్లకు చెందిన నేత్ర వైద్యులు డాక్టర్ సంపత్ కుమార్ కూడా ఈ సదస్సులో పాల్గొన్నారు.

## తెలంగాణ చైతన్య జ్వాల దొడ్డి కొమురయ్య

**- అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ చైతన్య జ్వాల దొడ్డి కొమురయ్య అని అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత కీర్తించారు. గురువారం కలెక్టరేట్ కాంప్లెక్స్ కార్యాలయ సముదాయం లో సాయుధ పోరాట తొలి అమరు డు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడి అమరత్వం పొందిన వీరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ సంక్షేమ అధికారిని సునీత, ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, ఆయా సంఘాల నాయకులు బండ శంకర్, ముఖేష్ ఖన్నా, దుమాల రాజ్ కుమార్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కలెక్టరేట్ ఏ.ఓ.షాదాబ్ హకీమ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలో గురువారం ఈదురుగాలులతో కూడిన వర్షం కురవగా జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో పొలంలో విద్యుత్ తీగ తెగి పడింది. అది గమనించని రైతు దేవి చంద్రయ్య ఆ తీగను తాకడంతో విద్యుత్ షాక్‌తో మరణిం చారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రైతు పార్థివ దేహానికి నివాళు లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సూర్య గ్లోబల్ స్కూల్‌లో ప్రతిభ వేదిక

**- ఆకట్టుకున్న విద్యార్థుల వివిధ వేషధారణ ప్రదర్శన**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రం లోని సూర్యా గ్లోబల్ పాఠశాలలో ప్రతిభ వేదిక పేరుతో విద్యార్థులు నైపు ణ్యం, మేధాశక్తి, సృజనా త్మకత, కళాత్మక ప్రతిభ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించడానికి ఒక అద్భుతమైన వేదికగా నిలి చింది.ఈ కార్యక్రమంలో పిల్లలు పోలీసు,డాక్టర్,ఉపాధ్యాయుడు,సైనికుడు, న్యాయమూర్తి, ఇంజనీర్, ఆర్మీ స్పేస్ సెంటర్, రైతు, టైలర్, పోస్ట్ ఆఫీస్, బ్యాంక్ వంటి వృత్తులకు అనుగుణంగా ముస్తాబై వేషధారణతో ఆకట్టుకు న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రామ్ మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులను ఎప్పటి కప్పుడు ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను గుర్తించి ఇలాంటి ప్రదర్శనలు ఇవ్వడం వల్ల పిల్లలకు స్ఫూర్తిని నింపవచ్చు అన్నారు. జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు దేశంలోని అన్ని రాష్ట్రాల వేషధారణతో ఆ రాష్ట్రా ల ప్రాముఖ్యతను సభ్యువరంగా వివరించడం చాలా అద్భుతం అని అన్నా రు. అదేవిధంగా తెలంగాణలోని వంటకాలు అభిరుచులను తెలియజేస్తూ 700 మంది చిన్నారులు ప్రదర్శించడం చాలా గొప్ప విషయం అన్నారు. చిన్నారులు కాలిగ్రఫీ హ్యాండ్ రైటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ తో ఆవుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ రావు, డైరె క్టర్స్ మంజుల, రమాదేవి, హరిచరణ్ రావు, రజితరావు, సుమన్ రావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
శుక్రవారం 4 ఏప్రిల్ 2025



# తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ దేశానికి ఆదర్శమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు తెలిపారు. పెద్దపల్లి మండలం చీకురా యిలో రేషన్ దుకాణంలో గురువారం లబ్ధిదా రులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ





గ్రామాల్లో పేద ప్రజల ఆకలి గోస తీర్చేందుకు దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని ఎంఎల్ఏ తెలిపారు. రాష్ట్రం లోని రేషన్ షాపులలో తెల్లకార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని పెద్దపల్లి నియోజకవర్గంలో చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య, మాజీ జడ్పీటీసి బండారి రామమూర్తి, మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, మాదిరెడ్డి నర్సింహ రెడ్డి,మండల సుధాకర్ రెడ్డి, ఓదెల శ్రీనివాస్, నర్రా కుమార్, సదయ్య,జక్కుల సందీప్,మల్లయ్య, శ్రీనివాస్, శెంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

**- అదనపు కలెక్టర్ డి. వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శ మని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 98వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శ మని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందు కు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగా రెడ్డి, సంఘ అధ్యక్షులు మల్లేశం, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాలపై ప్రిన్సిపల్ డాక్టర్ కే. లక్ష్మీ నర్సయ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. చదువు-విజ్ఞానం పట్ల దృష్టి సారించాలని, మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే శారీరక మానసిక ఆరో గ్యం కోల్పోతారని సమాజంలో నిరాదారనకు గురవుతారని అన్నారు. విద్యార్థులందరూ మత్తు పదార్థాల వాడకానికి దూరంగా ఉండాలని సూచిం చారు. మాదక ద్రవ్యాల నిరోధక కళాశాల కోఆర్డినేటర్ బి.మురళి మాట్లా డుతూ మాదకద్రవ్యాలు లేని సమాజం కొరకు ప్రభుత్వం చేస్తున్న కృషికి విద్యార్థులు అందరూ అండగా నిలవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితంలో చాలా విషయాలను కోల్పోతామని విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను చిత్తు కాగితంల తయారు చేసుకోకూడదని సూచించారు. అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పురుషోత్తం మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు విద్యార్థుల యొక్క ఆలోచనలను, చైతన్యాన్ని దెబ్బతీస్తా యని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ తిరుపతి, డాక్టర్ మారుతి, డాక్టర్ నారాయణ, షుకుర్ పాల్గొన్నారు.

## దౌర్జన్యం చేసి ఇల్లు కులుస్తారా...

**- కూల్చివేతలో ఎమ్మెల్యేను బదనం చేస్తే సహించం**
**- బాధితుడిని పరామర్శించిన ఎల్. రాజయ్య**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పేదోడిపై దౌర్జన్యం చేసి ఇల్లు కూలి వేయడం అన్యాయమని పెద్దపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్.రాజయ్య ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఇల్లు కూల్చివేయబడ్డ బాధిత కుటుంబాన్ని గురువారం ఎల్. రాజయ్య పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంటిని కూల్చివేయడంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి హస్తం ఉందని ఆరోపణలు వస్తున్నాయని అలాంటి చర్యలకు కాంగ్రెస్ నాయకులు పూనుకొని ఉంటే బాధాకరమన్నారు. పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుపై ఎవరైనా అసత్య ఆరో పణలు చెస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనకు ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు.కోర్టు ఆదేశాల్లో ఎక్కడా పోలీ సులు ప్రొటెక్షన్ చేయాలని లేదని అన్నారు. బాధితులకు న్యాయం కోసం చివరివరకు నిలుస్తామని, కులం పేరుతో రాజకీయాలు చేస్తే సహించబో మని హెచ్చరించారు. వారివెంట కాంగ్రెస్ నాయకులు దోమల శ్రీనివాస్, అక్కపాక నరేష్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు విజయగిరి శ్రీనివాస్, కట్ల సదానందం, బసవపాత్రుని వెంకటనర్సయ్య, శీరామోజు రాజు, విజ యగిరి వెంకటేష్, కట్ల మనోహర్, బెజ్జంకి శ్రీనివాస్, కటుకోజ్వల రమేష్, ముత్తోజు రాజు, బస్వపాత్రుని శంకర్, జక్కోజు రమేష్ పాల్గొన్నారు.

## దాడి కేసులో వ్యక్తి అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

**సూర్య ముత్తారం**

దాడి కేసులో వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు ముత్తారం ఎస్ఐ నరేష్ తెలిపారు. ఎస్సై నరేష్ తెలిపిన కథనం ప్రకారం ఖమ్మం పల్లి గ్రామా నికి చెందిన తీర్థాల సురేష్‌కు సంబంధించిన భూవివాదం కొంతకాలంగా తీర్థాల కొమురెల్లితో జరుగుతున్నదని, ఈ నెల ఒకటో తారీఖున సాయం త్రం ఏడున్నర గంటలకు ఈ భూ తగాదాలు జరగగా తీర్థాల కొమురెల్లి గొడ్డలితో బెదిరిస్తూ, పైపుతో దాడి చేయగా తీర్థాల సురేష్‌కు గాయాల య్యాయి. ఈ సంఘటన సీసీ కెమెరాలో రికార్డు అయినట్టు ఎస్సై తెలిపా రు. సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తీర్థాల కొమురెల్లిని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై తెలిపారు.

## హనుమాన్ మాలదారులకు అన్నప్రసాదం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని తురకల మద్దికుంట గ్రామ పరిధి గొల్లపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవా లయంలో హనుమాన్ మాలాదారులకు వాజిద్ యువసేన ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లా డుతూ ముస్లిం అయినప్పటికీ హిందూ సంప్రదా యాల ప్రకారం హనుమాన్ మాలాదారులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగిం దని, అదేవిధంగా గ్రామంలో ఆలయాలకు తన వంతు సహాయం చేస్తున్నాడని, వాజిద్ యువసేన స్థాపించి గత రెండు సంవత్సరాల నుండి గొల్లపల్లి గ్రామంలో హనుమాన్ మాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల లక్ష్మణ్, వెంచర్ల తిరుపతి, సల్లు బాయ్, మరియు హనుమాన్ మాలాదారులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య పాలకుర్తి**



మండలంలోని కన్నాల శాల పల్లె గ్రామంలో నిర్మించిన అభయాంజ నేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉద యం ఆలయ కమిటీ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతేకాకుండా హెూమాన్ని కూడా నిర్వ హించారు. సమీప గ్రామాలకు చెందిన పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు.

## రేషన్ సన్నబియ్యం పంపిణీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామం లో డిప్యూటీ తహసీల్దార్ విజేందర్ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ లు గాండ్ల మల్లేశం, బొల్లం తిరుపతి, పిప్పాల శ్రీనివాస్, సూత్రపు పరమేశ్వర్, దాసరి రాజేశం, మేకల భాస్కర్, మూల రమేష్, పూదరి కిషన్, మ్యాకల రాజయ్య, ఓదెల రాజు, పదాల రాజయ్య, కాంపెల్లి చంద్రశేఖర్, గురిజాల లక్ష్మయ్య, నీలి రాజేశం, డీలర్ రవి, గ్రామస్థులు పాల్గొన్నారు. అలాగే రాగినేడులో ప్రారంభ కార్యక్రమంలో గుమ్మడి విజయ్, సోమ చంద్రయ్య, నాగపూరి తిరుపతి, తొడేటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రోబోటిక్,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై అవగాహన కల్పించడానికి పట్టణం లోని గాయత్రి విద్యానికేతన్‌లో గత 5 రోజులుగా బాట్ లైవ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గురువారం గాయత్రి విద్యా సంస్థల ఛైర్మెన్ అల్లెంకి శ్రీనివాస్, బాట్ లైవ్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ కుమార్‌లు సర్టిఫికెట్లు అందజేశారు.వర్క్ షాప్‌లో పాల్గొనేందుకు ఉత్సాహంగా స్పందించి ముందు కు వచ్చిన విద్యార్థులను గాయత్రి విద్యాసంస్థల ఛైర్మెన్ శ్రీనివాస్ అభినం దించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఎస్ అండ్ పిసి విభాగంలో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కి మజ్జిగ ప్యాకెట్ల ను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్ పంపిణీ చేశారు. వేసవికాలం తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్టర్లతో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్ మాట్లాడి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి, జమేదార్ తోట రాజేశం,క్యుర్రు వేముల ధర్మరాజు, జమేదార్ నూనె కొమురయ్య,ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్ కలవెన సదానందం, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో అడవులను నరకొద్దు

**- పోలాడి రామారావు**

**సూర్య, హుజురాబాద్**

అభివృద్ధి పేరుతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలలో ఉన్న ఆహ్లాదకరం కలిగించే అటవీ ప్రాంతంలోని చెట్లను నరకాలని ప్రభుత్వ ప్రయత్నాన్ని మానుకోవాలని రైతు ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. గురువారం హుజురాబాద్‌లో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కోసం అడవులను నరకొద్దని, వృక్ష సంపద నాశనమైతే భవిష్యత్ తరాలకు జీవనం ప్రమాదంలో పడుతుందని, సెంట్రల్ యూనివర్సిటి భూములలోని చెట్లను నరకవద్దని, వృక్ష సంపద కాపాడాలనే న్యాయమైన డిమాండ్‌తో ప్రజాస్వామికంగా విద్యార్థులు



ఆందోళన చేస్తుంటే అరెస్టులు చేయడం సరికాదని,అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేసి ప్రభుత్వం హుందాగా వ్యవహరిం చాలని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములను, విశ్వవిద్యాలయాల భూములను పరిరక్షిం చాల్సిన ప్రభుత్వమే వాటిని తెగనమ్మాలని చూడటం చూస్తే కంచే చేను మేసిన చందంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వృక్ష సంపద నాశానమైతే భవిష్యత్ తరాల మనుగడకే ప్రమాదమని, అభివృద్ధి పేరుతో ఊహించని స్థాయిలో వృక్షాలను నరికి వేయడం హేయమైన చర్య అని, అర్థవంతమైన అభివృద్ధి చేయాలంటే ప్రకృతిని రక్షించడం తప్పనిసరన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి భవిష్యత్ విద్యార్థుల ప్రయోజనాలకు, యూనివర్సిటీ లో పరిశోధనల అభివృద్ధికి, నాణ్యమైన ప్రయోగశాలల నిర్మాణానికి ఉపయోగపడే భూములను వేలం వేసే పద్ధతులను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవరాశులను నాశనం చేసే కుట్రలను తిప్పికొట్టాలని, ప్రభుత్వ దమన కాండనపై ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని ఆయన అన్నారు.

# అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు అర్థరహితం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య పెగడపల్లి**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా, చేసిన వ్యాఖ్యలు అర్థరహితంగా ఉన్నాయని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బాపు-జై భీమ్-జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా గురువారం మండలం లోని నంచర్ల గ్రామం శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి దేవికొండ, ల్యాగలమర్రి పాదయాత్ర నిర్వహించారు. సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం పార్లమెంట్లో కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ గారి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని అన్నారు. బాధ్యత గల మంత్రి పదవిలో ఉంటూ ఈ విధంగా అంబేద్కర్ పైన అను



చిత వ్యాఖ్యలను చేయడాన్ని ప్రతి గ్రామ గ్రామాన తెలిపే విధంగా జై బాపు,జై భీం,జై సంవిధాన్ అనే నినాదంతో పాదయాత్ర నిర్వహిస్తున్నామని, బీజేపీ పార్టీ అణచివేత ధోరణి, కుటిల బుద్ధి ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లనే ఈ రోజు మోడీ ప్రధానమంత్రి కుర్చీలో, అమిత్ షా హెూం శాఖ కుర్చీలో కూర్చున్నారన్న విషయం మర్చిపోవద్దని ఎద్దేవా చేశారు.అమిత్ షా పైన చర్యలు తీసుకునే వరకు పాదయాత్ర మా పోరాటంగా సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్, శోభారాణి కాసుగంటి రాజేందర్ రావు, పూసల తిరుపతి, కడారి తిరుపతి, చెట్ల కిషన్, చాట్ల విజయభాస్కర్ పురుషోత్తం, అనిల్ గౌడ్, ఆకుల విష్ణు, కొండం మధుసూదన్ రెడ్డి, వన్ రెడ్డి, తడగొండ రాజు కొత్తూరు విష్ణు, శ్యాంసుందర్ రెడ్డి, సత్తిరెడ్డి బైరి రాజు, లై శెట్టి శంకరయ్య, తడగొండ లక్ష్మణ్,మందపల్లి అంజయ్య, మారం కొమురయ్య, కర్ణ కంటి మల్లారెడ్డి, కల్లేపల్లి రాజు,తిరుపతి, తడగొండ తిరుపతి, అంజి నాయక్, ఇస్లావతి రవి నాయక్,సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కట్ల సత్తయ్య పుల్కం జలపతి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులతోనే సన్న బియ్యం పంపిణీ

**- బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

**సూర్య తిమ్మాపూర్/కరీంనగర్ ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాప్‌ల ద్వారా ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 80 కోట్ల మంది లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం ఇస్తున్న విషయం తెలిసిందేనని అన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్న క్రమంలో గురువారం బీజేపీ కార్యకర్తలు రామక్రిష్ణకాలనీలోని రేషన్ షాప్ వద్ద ప్రచారం చేసారు. ఈ సందర్భంగా జగదీశ్వరాచారి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ 5 ఏళ్ల పాటుగా ఉచితంగా బియ్యం ఇస్తున్న విషయం చేయకుండా, అవే నిధులతో సన్న బియ్యం కొనుగోలు చేసి ఇస్తున్నారని అన్నారు.కేంద్రం ఇస్తున్న బియ్యం విషయంలో రేషన్ షాప్ ల వద్ద ఉన్నటువంటి మిషన్ ద్వారా రసీదు లను ప్రజలకు చూపించి వివరించారు.పేద ప్రజలకు ఇస్తున్న ఉచిత బియ్యం పంపిణీ లో రాష్ట్ర వాటా ఎంత అనే విషయాన్ని కప్పి పెడుతున్నారని ఆరోపించారు. కేంద్రం ఇస్తున్నటువంటి ఉచిత బియ్యం పంపిణీ ని తామే ఇస్తున్నామని చెప్పుకోవడం, ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం నిస్సిగ్గుగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మంచిదే అయినప్పటికీ గొప్పలకోసం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.5 ఏళ్ల పాటుగా కేంద్రం అందించే ఉచిత బియ్యం పంపిణీ ని ప్రజలు గమనించాలని తెలిపారు. ఎడ్ల భూంరెడ్డి, దుర్గుంటి శేఖర్, చింతలపల్లి రవీందర్ రెడ్డి, సిరికొండ వెంకట్రావు, మార్క కనకయ్య,రంగు భాస్కర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## త్వరగా విగ్రహాల ఆవిష్కరించేందుకు కృషి

**- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలోని తిమ్మాపూర్ మండల కేంద్రంలో నెలకొల్పిన మహనీయుల విగ్రహాలను త్వరగా ఆవిష్కరించేలా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. కరీంనగర్ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నడానికి వచ్చిన సందర్భంగా తిమ్మాపూర్ పోలిటికల్ జేఏసీ కన్వీనర్లు వంతడుపుల సంపత్, మాతంగి శంకర్,దుంద్ర రాజయ్య, ఎలుక ఆంజనేయులు, కనకం రాములు, మేడి అంజయ్య తదితరులు కలిసి మహనీయుల విగ్రహాలను త్వరగా ఆవిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ డిల్లీలో ఉన్నారని వాళ్ళు రాగానే మాట్లాడి ఆవిష్కరణ పనులు వేగవంతం చేస్తామని చెప్పారు.మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించి ఆవిష్కరించడానికి ప్రభుత్వాన్ని ఒప్పించానని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా సిపి గౌస్ అలం సహకరించాలని సూచించారు ఏ మహనీయుల విగ్రహాలు అయిన, నాయకుల విగ్రహాలు అయిన ప్రభుత్వ స్థలాల్లోనే ఉంటాయని గుర్తు చేశారు, తిమ్మాపూర్ మండల కేంద్రంలో నెలకొల్పిన మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కోసం నాయకులు అందరూ కలిసి జేఏసీ ఏర్పడి కృషి చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాతంగి శంకర్ దుంద్ర రాజయ్య, వంతడుపుల సంపత్ ఎలుక ఆంజనేయులు, కనకం రాములు, మేడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపల్లిలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు

**- 10 లీటర్ల నాటుసారా స్వాధీనం**

**- 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

**సూర్య, వీణవంక**



కరీంనగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కె.నాగేశ్వరరావు, టాస్క్ ఫోర్స్ సిఐ ఆధ్వర్యంలో వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలో లోకిని పోచయ్య అనే వ్యక్తి వద్ద 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, నాటుసారా తయారీ కొరకు ఉపయోగించే (200) లీటర్ల బెల్లం పానకం, తయారీ సామాగ్రి ధ్వంసం చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, కమలాకర్, సంతోష్, సాయి, కాసింబి పాల్గొన్నారు.

## హిందూ సామ్రాజ్య స్థాపకుడు, ఓటమి ఎరుగని ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్

**- వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బొంతల కళ్యాణ్ చంద్ర**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి.**

హిందూ సామ్రాజ్య స్థాపకుడు, హైందవ వీరత్వానికి ప్రతీక, ఓటమీ ఎరుగని ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర కొనియాడారు. చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల జెండా ప్రాంగణం వద్ద చిత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి కళ్యాణ్ చంద్ర ఘన నివాళులు అర్పించి మాట్లాడారు.మొఘల్ సామ్రాజ్య పతనాన్ని శాసించి, హైందవ ధర్మ రక్షణ, స్థాపన కోసం వీరోచిత పోరాటాలు చేసిన ధీరుడు, యోధులు, మహనీయులు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు.శివాజీ అవలంబించిన యుద్ధ నైపుణ్య వ్యూహాలతో సుదీర్ఘకాలం అనేక యుద్ధాలు చేసి, వందలాది కోటలు తన ఆధీనంలో ఉంచుకొని, లక్షలాదిమందితో సైన్యాన్ని తయారు చేశారని తెలిపారు. కొండలపై సాంకేతిక విలువలతో శత్రు దుర్భేద్యమైన కోటలను నిర్మించడంలో చత్రపతి శివాజీ మహారాజ్ ప్రపంచ ఖ్యాతిని సొంతం చేసుకున్నారన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు ప్రశంస

**సూర్య జమ్మికుంట**




రాష్ట్ర స్థాయి కమిషనర్‌లతో సి.డి.ఎం.ఏ. శ్రీదేవి అధ్యక్షతన ఏం.సి.ఆర్, హెచ్.ఆర్.డి. హైద్రాబాద్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ అనంతరం రాష్ట్ర స్థాయిలో ఆస్తి పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్‌కు సి.డి.ఎం.ఏ.టి కె శ్రీదేవి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని,ఉత్తమా ప్రతిభ కనబరుస్తున్నందున అవార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ సిబ్బంది, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంఘాల నేతల సహకారంతో ఇంత గొప్ప ప్రశంస పత్రాన్ని అందుకోగలిగామని, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రేషన్ దుకాణాల్లో మోడీ ఫోటో పెట్టకపోవడం బాధాకరం


**- బిజెపి మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి**

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో రేషన్ దుకాణాన్ని బిజెపి మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న సందర్భంగా ప్రతి రేషన్ షాప్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని పెట్టాలని, కరోనా సమయం నుండి దేశ ప్రజలకు ఉచిత రేషన్ బియ్యాన్ని కోట్లాది ప్రజలకి అందిస్తుంటే కనీసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్ర పటాన్ని రేషన్ షాప్‌లలో ఉంచకపోవడం బాధాకరమన్నాడు. కరోన సమయం నుండి గత 5 సంవత్సరాలుగా ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నారన్నారు. బూత్ అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక కిలోకి రూ.37.50 ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం రూ.7.80 ఇస్తుందని, సొమ్ము కేంద్రానిది అయితే సోకు రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అబ్బిడి తిరుపతి రెడ్డి, మట్ట పవన్ రెడ్డి, కొక్కుల దేవేందర్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

ఈనెల 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించి, పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం రోజున కరీంనగర్ రేకుర్తిలోని సాయి మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆరవ తేదీ ఆదివారం రోజున పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్ లతోపాటు, ప్రతి కార్యకర్త ఇంటిపై బిజెపి జెండా ఆవిష్కరణ చేపట్టాలన్నారు. ఆరో తేదీ నుండి 12వ తేదీ వరకు పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా మండలాల వారిగా క్రియాశీలక కార్యకర్తల సమ్మేళనాలు, గావ్ చలో, బస్తీ చలో అభియాన్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్వచ్ఛత అభియాన్ కార్యక్రమము ద్వారా కేంద్ర పథకాల లబ్ధిదారులతో సమావేశం, బస్తీలు గ్రామాల్లో పబ్లిక్ సమావేశాలు, అంబేద్కర్ విగ్రహం వద్ద స్వచ్ఛత కార్యక్రమాలు, జిల్లా స్థాయిలో చర్చ వేదికల ప్రోగ్రాములు చేపట్టాలన్నారు. అలాగే అటల్‌జీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా కవి సమ్మేళనాలు, విద్యావంతులు మేధావులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ జన జాగరణ కార్యక్రమాలు విస్తృతంగా జరగాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నింట అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. 16 నెలల్లో కాంగ్రెస్ సర్కార్ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత వచ్చిందన్నారు. రేషన్ బియ్యం పంపిణీ విషయంలో కేంద్రం సొమ్ముతో రాష్ట్రం సోకులు పడుతుందని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనపై బిజెపి నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగశోభ, తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, సీనియర్ నాయకులు, ప్రోగ్రాం కన్వీనర్ కన్నబోయిన ఓదెలు, కో కన్వీనర్ వైద రామానుజం మాట్లాడారు.

## చిలుక వాగు కబ్జాలపై కదిలిన జిల్లా యంత్రాంగం

**- వాగు ప్రాంతాన్ని కొలతలు వేసిన అధికారులు**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులో ఉన్న చిలక వాగు కబ్జాకు గురైందని వార్తా పత్రికల్లో కథనాలు ప్రచురితం కావడంతో గురువారం వాస్తవ పరిస్థితులు తెలుసుకోవడానికి జిల్లా యంత్రాంగం కదిలింది. పట్టణ శివారులో ఉన్న చిలుక వాగుకు పక్కన ఉన్న బిఎస్ఆర్ గార్డెన్ పరిసర ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న పలు కట్టడాలను అధికారులు పరిశీలించారు. అసలు చిలక వాగు ఏ ప్రాంతం నుండి వెళుతుందని, పరిసర ప్రాంతాల్లోని భూములు వాగు వెడల్పు తదితర అంశాలపై రెవిన్యూ, ఇరిగేషన్, సర్వేయర్‌లు చర్చించారు. ఈ సందర్భంగా వాగు పరిసర ప్రాంతాలను పరిశీలించి కొలతలు వేసి వాగు హద్దు కోసం ముగ్గు వేశారు. బిఎస్ఆర్ గార్డెన్ వైపు మాత్రమే కాకుండా చిలక వాగు మరోవైపు పెట్రోల్ బంక్ ఇతర కట్టడాల వద్ద కూడా చిలక వాగు ఏమైనా కబ్జాకు గురైందా అన్న విషయాన్ని ఉన్నతాధికారుల అనుమతితో పరిశీలన చేయడం జరుగుతుందని, వాగు వెడల్పు పై కొలతలు త్వరలోనే వేస్తామని అధికారులు తెలిపారు. కాగా చిలక వాగు పక్కన ఉన్న పట్టా భూముల్లో ఇంటి కోసం అనుమతి తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు చేయడం చట్ట విరుద్ధమని పలువురు అధికారులకు ఫిర్యాదు చేశారు. బఫర్ జోన్ లో నిర్మాణాలు చేసినట్లయితే వాటిని పూర్తిగా పరిశీలించి నియమాలకు విరుద్ధంగా ఉంటే కూల్చి వేయడానికి నోటీసులు జారీ చేస్తామని ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. కాగా ఈ సర్వేలో డిఐ ఎండి. ఫయక్ అలీ, మండల సర్వేయర్ వంశీకృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శేఖర్, పెద్దపాపయ్య పల్లి కార్యదర్శి రాంకి, ఇరిగేషన్ ఏఈఈ సాయి కుమార్ లు పాల్గొన్నారు. కాగా ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య అధికారులను కలిసి చిలుక వాగు కబ్జాపై పలువురు చేసిన ఫిర్యాదు పై అధికారులు సమగ్రంగా కొలతలు వేసి జల వనరులను కాపాడాలని కోరారు. కబ్జా చేసిన వారు ఎవరైనా వారికి నోటీసులు ఇచ్చి చట్ట ప్రకారం ఆక్రమణలను తొలగించాలని ఆయన కోరారు. బఫర్ జోన్ లో నిర్మాణం చేసిన వాటిని కూల్చివేయాలని ఆయన కోరారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యారులకు జోనల్ స్థాయి ఇన్స్పైర్మేటిక్స్ ఒలంపియాడ్లో బంగారు పతకం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



నేటి పోటీ ప్రపంచంలో కృతిమ మేధస్సు, మెషిన్ లర్నింగ్కు చాలా క్రేజ్ ఉందని, ఈ విషయాలను నేర్చుకునే వారికి చాలా ఉద్యోగాల అవకాశాలు ఉంటాయని, సమాజంలో ఉన్నత స్థానంలో ఉండేందుకు ఉపకరిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులు జోనల్ స్థాయి ఇన్స్పైర్మేటిక్స్ ఒలంపియాడ్‌లో బంగారు, రజత పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇన్స్పైర్మేటిక్స్ అంశానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదని, ఈ ప్రక్రియ ద్వారా విషయాలను చాలా సృజనాత్మకంగా, ఆమోదయోగ్యంగా విశ్లేషించవచ్చని, నిర్ణయాలు చాలా ఉత్తమంగా తీసుకునే వారికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో విద్యార్థులకు నిర్వహించినటువంటి జోనల్ స్థాయి ఇన్స్పైర్మేటిక్స్ ఒలంపియాడ్లో పాఠశాలకు చెందిన ఇ. లిఖిత్ కుమార్, 8వ తరగతి, రజత పతకం, ఇ. సుహాస్, 8వ తరగతి, బంగారు పతకం సాధించారని హర్షం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ప్రదర్శనలు కనబర్చడమే కాకుండా బంగారు, రజత పతకాలను సాధించడం, రాబోయేకాలంలో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం చాలా హర్షించ దగ్గ విషయమని చెప్పారు. విజేతలుగా నిల్చిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్


**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని నలభై అయిదవ డివిజన్ సాయి నగర్‌లో సుడా నిధులు పది లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంతో పాటు గ్రామాలలో అవసరమైన చోట సుడా నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా పని చేస్తుందన్నారు.కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ పిట్టల వినోద శ్రీనివాస్, డిఈ రాజేంద్ర ప్రసాద్, ఏఈ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు యువ రైతు కుటుంబాన్ని పరామార్శించిన ఎమ్మెల్యే

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన ఒగ్గరి ప్రశాంత్ అనే యువరైతు రెండు రోజుల క్రితం కరెంటు షాక్ తో మృతి చెందగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రశాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ప్రశాంత్ కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు.

## పత్రికా ప్రకటన

**తేది: 03-04-2025**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ షేక్ అబ్దుల్ ఖాదర్ జావిద్ తండ్రి ఎస్.పి. హుస్సేని గారు సఫ్దర్ మీర్జా తండ్రి మీర్జా లియాఖత్ అలి గారికి రిజిష్టర్ పవర్ ఆఫ్ అటార్నీ హెూల్డర్. సఫ్దర్ మీర్జా గారు కరీంనగర్ జిల్లా బొమ్మకల్ గ్రామమునందు సర్వే నెం.33 విస్తీర్ణం ఎ.11-02 గుంటల స్థలమును దానియొక్క యజమాని అయిన సర్దార్ అవతార్ సింగ్ మరియు ఇతరులతో విక్రయఒప్పందం కుదుర్చుకొని వివాదం ఏర్పడడంతో కరీంనగర్ జిల్లా కోర్టు నందు **O.S.No. 51/2014** GPA హెూల్డర్ ద్వారా కేసు వేసి యున్నారు. మరియు అట్టి కేసు పెండింగ్లో ఉండగా కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో తెలంగాణ హైకోర్టు నందు **W.P. No.2831/2021** ద్వారా ఎవరికి ఎలాంటి గృహ నిర్మాణ అనుమతులు ఇవ్వరాదని ఉత్తర్వులు (Order) పొందినారు. అంతేకాకుండా ఇట్టి సర్వే నెంబర్ నందు ఎలాంటి రిజిస్ట్రేషన్ చేయరాదని **W.P.No.22754/2019** కూడ హైకోర్టు హైదరాబాద్ గారి వద్ద పెండింగ్ లో ఉన్నది. మరియు **W.P.No.22582/2019 W.P. 8540/2020** నందు గ్రామపంచాయతి బొమ్మకల్ గారు గతంలో ఇచ్చిన పర్మిషన్స్ రద్దు చేయాలని వేసినది ఇంకా పెండింగ్ నందు కలదు. హైదరాబాద్ తెలంగాణ హైకోర్టు వారి వద్ద ఇదే సర్వే నెంబర్ - 33 పై **CRP No. 417/2024, CRP NO.419/2024** లు కూడ పెండింగ్‌లో కలదు.

కరీంనగర్ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (PCR) నందు **O.S.No. 964/2021** మరియు .**O.S.No.945/2022,** అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కరీంనగర్ నందు **O.S.No.17/2020** కేసులు సర్వే నెం.33 బొమ్మకల్ గ్రామముపై పెండింగ్లో కలవు. **పై కేసులలో O.S.No.964/2021 నందు Stay Order ఉత్తర్వులు పొందినారు.**

హైకోర్టు తెలంగాణ గారి వద్ద నా క్లయింట్ **TRCMP 219/2024** నందు **Stay** ఉత్తర్వులు పొందినారు.మరియు తెలంగాణ హైకోర్టు హైదరాబాద్ వారు **O.S.No. 51/2014** నందు **Stay** ఉత్తర్వులు మరియు **Writ Petitions** పెండింగ్లో ఉన్నందున సర్వే నెం. 33 నందు కరీంనగర్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ - 1 గారు పెండింగ్ రిజిస్ట్రేషన్ చేసినదానిపై అప్పీల్ నెం. 15/2024 మహ్మద్ గౌస్ అహ్మద్, తేది.28-10-2024 మహబూబ్ పాషా అప్పీల్ నెం. 13/24 తేది 14-10-2024 మరియు టంగుటూరి రామచంద్రం అప్పీల్ నెం.14/24 తేది 28-10-2024 జిల్లా రిజిస్ట్రార్ గారు వారి అప్పీలును రిజెక్ట్ చేసినారు.

కావున బొమ్మకల్ గ్రామ సర్వే నెం. 33 విస్తీర్ణం ఎ.11-02 గుంటల భూమినందు ఎవరు ఎలాంటి అగ్రిమెంట్, క్రయవిక్రయాలు, నిర్మాణాలు చేపట్టరాదని నా క్లయింట్ తరపున హెచ్చరిక జారీ చేయనైనది. ఒకవేళ చేసినా మీకు ఎలాంటి హక్కులు ఉండబోవని నష్టపోవుదురని చట్టరీత్యా చర్యలకు గురవుతారని తెలియజేయడమైనది.

**అంబల్ల మాధవి**
**న్యాయవాది**
**ఇంటి నెం. 7-2-894**
**మంకమ్మతోట, కరీంనగర్.**
**సెల్ నం. 849688963**

## మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బుర్ర రవి ఇటీవల అరోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అతిధి దెవలపర్స్ అధినేత కాంగ్రెస్ యువనేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తన యువ సైన్యాన్ని పంపించగా, వారు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తన వంతు సాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్ కుమార్, ఖాజామీయ, సాయి, సమ్మయ్య, విద్యాసాగర్, శ్రావణ్, బుర్ర శీను, రాజు, రంజిత్, రవి, శీను గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాముల వారి స్వామి వారి కళ్యాణంకు ఏర్పాట్లు పూర్తి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక వావిలలపల్లి రామాలయంలో ఆదివారం నాడు జరబోయే శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకుని దేవాలయంలో రాముల వారి స్వామి వారి కళ్యాణం చాలా వైభవంగా వేద బ్రాహ్మణులచే జరుగును.ఈ సీతా రామ చంద్ర స్వామి వారి కళ్యాణం కోసం అన్నీ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని రామాలయం టెంపుల్ ప్రెసిడెంట్ మేచినేని అశోక్ రావు ఒక ప్రకటన లో తెలిపారు.కావున డివిజన్‌లోని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారి కళ్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు అని 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు కోరారు.

## బీసీ రిజర్వేషన్‌లు అమలు చేయాలి

**సూర్య, కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించి బీసీ బిల్లుకు చట్టబద్ధత తీసుకురావాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు రాజ్యాధికారం కోసం హక్కుల కోసం రిజర్వేషన్ల కోసం ఎన్నో రోజులుగా పోరాడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం దానిని అసెంబ్లీలో రిజర్వేషన్లు కల్పిస్తూ అమలు చేసింది అని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు పూర్తిస్థాయిలో దానికి రూపం తీసుకురావాలని అమలు చేయాలని కోరారు.

## లక్ష్యం మేరకు యువ వికాస రుణాలను
# సకాలంలో పంపిణీ చేయాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**-రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్లతో సన్నాహక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

యువ వికాసం అమలుకు ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలను సకాలంలో పంపిణీ చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్ల తో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,రాజీవ్ యువ వికాసం క్రింద మంజూరు చేసే యూనిట్ లకు మున్సిపాలిటీ, మండలాల పరిధిలో ఉన్న బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందని, సబ్సిడీ మంజూరైన యూనిట్ లకు తప్పనిసరిగా బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేసి యూనిట్ గ్రౌండింగ్ లో బ్యాంకులు తమ సహకారం అందించాలని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన,తుది ఆమోదం సమయంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సైతం హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశాల్లో హాజరు కావాలని, మండల స్థాయి అధికారులతో సమన్వయంలో ఉంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవంతం చేయాలని అన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఈ పథకం క్రింద ఓబిఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ ల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని,నిర్దేశించుకున్న లక్ష్యాలను సరి చూసుకుని దరఖాస్తుల స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్, యు.బి.ఐ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఎస్.బి.ఐ. రీజినల్ మేనేజర్ వెంకటేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్,వివిధ బ్యాంక్ కంట్రోలర్స్ , బ్యాంక్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.





# నిందితులకు శిక్షలు పడేలా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయాలి

**- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించాలి - జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

నేరాలకు పాల్పడ్డ నిందితులకు కఠిన శిక్షలు పడేలా క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అధికారులను ఆదేశించారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పో జల్ చేయాలన్నారు.పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని,ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసులను దర్యాప్తు చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో



అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడే వ్యక్తులపై దృష్టి సారించి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నింది తులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు,అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని,ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.సైబర్ కేసులపై దృష్టి సారించి సాంకేతికత వినియోగించుకొని కేసులను ఛేధించాలని ఆదేశించారు.అదేవిధంగా గ్రామాలలో, పట్టణలలో ప్రజలకు, యువత సైబర్ నెరలపై, బెట్టింగ్ యాప్స్,గేమింగ్ యాప్స్ వాళ్ళ కలుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,మధుకర్, నాగేశ్వరావు,ఎస్.ఐ లు,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్‌ల ఆకస్మిక తనిఖీ

**- జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**

**సూర్య కోరుట్ల నియోజకవర్గం**

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ,మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కోరుట్లలోని స్కానింగ్ సెంటర్లను, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్, డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని నిర్ధారిం చుకున్నారు. ఫారం ఎఫ్‌లు ప్రతినెల 5వ తారీఖులోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఐలాపూర్ లలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు-లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు, ఫోం బోర్డులు ఏర్పాటు చేయవ లెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబం ధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరి మానా,మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుం దని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దు పరిచబడతాయని తెలిపారు. నిబంధనలు అతి క్రమించిన వారిపై నోటీసులు జారీ చేయబ డతాయి. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, హెల్త్ సూపర్వైజర్ ఇండివర శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను కరీంనగర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా యంత్రా ంగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహిం చారు. అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి అమరుడైన దొడ్డి కొమురయ్య భవిష్యత్తు తరాలకు స్పూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





## నర్మాల ఎగువ మానేరు వాగులో.. మృతిచెందిన కోళ్లు కలకలం...!

**- దాదాపు 1000 కోళ్లు మృత్యువాత...!**

**- సంచులలో నింపి వాగు నీటిలో పడేసిన గుర్తు తెలియని వ్యక్తులు..**

**- బర్డ్ ఫ్లూ తో చనిపోయాయా.? అని స్థానికుల అనుమానం..?**

**సూర్య గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఏగువ మానేరు జలా శయం పక్కనే కామారెడ్డి -దుబ్బాక ప్రధాన రహదారికి ఆనుకోని మానేరు వాగులో మృతి చెందిన కోళ్ల కళేబరాలు కలకలం రేపుతున్నాయి. దాదాపు 500 నుండి 1000 కోళ్లు సంచులలో నింపి నీటిలో పారెశారు. బర్డ్ ఫ్లూ తో చనిపోయిన కోళ్లను నీటిలో పడేశారా? అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.మెదక్ నిజామాబాద్ రాజన్న సిరిసిల్ల మూడు జిల్లాల సరిహద్దు కావడంతో ఏక్కడనుండి తీసుకువచ్చి ఇక్కడ పారేశారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## క్రీడలభివృద్ధిలో పోలీస్ శాఖ భాగస్వామ్యం : సీపీ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోలీస్ ఉన్నతాధికారులు అందించిన క్రీడాస్ఫూర్తితో జిల్లా క్రీడల అభివృద్ధిలో పోలీస్ శాఖ భాగస్వామ్యం కానున్నట్లు కరీంనగర్ సీపీ గౌష్ ఆలం తెలిపారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన గౌష్ ఆలంను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ మేరకు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ జూడో అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి నేతృత్వంలో ఉపాధ్యక్షులు కదారి అనంతరెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, సంయుక్త కార్యదర్శి డి. నిరంజన చారి , సభ్యులు కన్నకృష్ణలు సీపీకి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. జిల్లా క్రీడారంగా భివృద్ధిలో పోలీస్ శాఖది ముఖ్యభూమికని వారు వివరించారు. పలువురు పోలీసు అధికారులు క్రీడలపై ఉన్న అభిమానంతో జిల్లాలో జరిగిన పలు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల విజయవంత నిర్వహణతో పాటు ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముందంజలో ఉండేవారని చెప్పారు. అందుకు స్పందిస్తూ సీపీ క్రీడారంగంలో కరీంనగర్ కు విశిష్ట స్థానం ఉందని, జిల్లాలోని యువతను క్రీడారంగం పట్ల ఆకర్షణ చేస్తూ తగు శిక్షణ అందిస్తూ ప్రోత్సహించనున్నట్లు చెప్పారు. ఇటీవల కరీంనగర్ లో విజయవంతంగా జరిగిన రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలతో పోలీస్ శాఖ లోని నైపుణ్యం గల క్రీడాకారులు వెలుగులోకి వచ్చినట్లు చెప్పారు.



# సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాం

## -ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సమిష్టి కృషితోనే ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించామని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు. 2024-25 వ ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు గాను గురువారం ఓసీపీ-2 ఉపరితల గనిలో ఏర్పాటు చేసిన అభినందన సభకు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు, ఉద్యోగులకు అభినంద నలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25వ ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 104 శాతంతో 65.11 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడంలో భాగంగా ఓ.సి.పి-2 ఉపరితల గనికి నిర్దేశించిన 27.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 30.10 లక్షల



టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినందుకు సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థకు అద్భుతమైన నాయకత్వంతో చక్కని మార్గదర్శ కత్వం అందిస్తున్న సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం కి, ఎప్పటికప్పుడు దిశాని ర్దేశం చేస్తున్న డైరెక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సంస్థలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు, ప్రభుత్వ విభాగాల ఉన్నతాధి కారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, పరిసర ప్రాంతాల ప్రజలకు, కాంట్రాక్టర్లకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఈ లక్ష్య సాధనలో ఎప్పటికప్పుడు తగిన సహాయ సహకారాలను అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యోగులందరూ భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో, భద్రతతో సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, అలాగే 2025-26వ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, ఫిట్ సెక్రటరీలు వెంకటస్వామి, రామిండ్ల మనోహర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ను ఆదర్శంగా తీసుకోవాలి

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

దొడ్డి కొమురయ్యను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య 90 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ సాయుధ పోరాటం లో పాల్గొని అప్పటి పెట్టుబడి దారుల వర్గాలకు భూస్వామి వర్గాలకు వ్యతిరేకంగా రైతు కూలీలతో సంఘటితంగా ఉద్యమాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు



వెళ్లినటువంటి గొప్ప నాయకుడు దొడ్డి కొమరయ్య అన్నారు. దొడ్డి కొమరయ్య కానీ చాకలి ఐలమ్మ కానీ సర్వాయి పాపన్న కానీ వీరంతా కూడా సంఘటితంగా ఉంటే మనం సాధించలేనిది ఏది ఉండదు అని తెలియజెప్పే విధంగా పెట్టుబడి వర్గాలకు వ్యతిరేకంగా భూస్వామ వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి యోధులు అన్నారు. ఈ కార్యక్రమంలో చెట్టె గంగాధర్ , చెట్టె భార్గవ్ , మహేందర్ , రెడ్డి , గంగమల్లు , కొమురయ్యా , మల్లారెడ్డి , మహేష్ , అజయ్ జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్ , సేవదల్ విభాగం ముఖేష్ కన్నా , అభి , ప్రకాష్ , సందీప్ తదితర నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా కేపీఎస్ వార్షిక క్రీడోత్సవం

**సూర్య కోరుట్ల టౌన్**

కోరట్ల పబ్లిక్ స్కూల్ (కేపీఎస్) వార్షిక క్రీడోత్సవాన్ని పోతని భూమయ్య ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.విద్యా సంవత్సరం పూర్తి అవుతున్నందున విద్యార్థుల మానసిక ఉల్లాసానికి విద్యా




సంవత్సరమంతా పాల్గొన్న వివిధ క్రీడలు మరియు క్రీడాపోటీల్లో తమ ప్రతిభను కనబరిచినందుకు గాను మెడల్స్,సర్టిఫికేట్లు మరియు బహుమతులు తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా కేపీఎస్ కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ మాట్లాడుతూ,విద్యార్థి జీవితంలో క్రీడల ప్రాముఖ్యతను వివరించారు.క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచటమే కాకుండా,క్రమశిక్షణ,సమూహ భావన,పట్టుదల వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందిస్తాయని వీటి ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం అలవరుచుకొని విద్యలో కూడా ముందుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మీయ పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దాసరిపల్లెకు చెందిన దాసరి పోచమ్మ(75) ఇటీవల



అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపిటిసి బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా 25 కేజీల బియ్యం అందజేసి వారిని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, ప్రసాద్ చెన్నోజు చంద్రశేఖర్ తో పాటు బోగె రమేష్, దాసరి శ్రీకాంత్, అనిల్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

## - రూ. 40లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

## - ఏఎంసీ చైర్మన్ కొమరిశెట్టి విజయ

**సూర్య గంభీరావుపేట 03.**

రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అన్నారు.



గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో తహసిల్దార్ మారుతి రెడ్డి ఎంపీడీవో రాజేందర్ లతో కలిసి ప్రారంభించారు. ప్రతి లబ్ధిదారులు సన్న బియ్యంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గోరంటాల గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన రూ. 40 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామానికి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారునికి రూ. 23వేల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి ప్యాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి నాయకులు అంజా గౌడ్ రేషన్ డీలర్ ఎర్రం అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఉరుములు మెరుపులతో వర్షం

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గురువారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది.నిన్న మొన్నటి వరకు ఎండతో ఉక్కిరి బిక్కిరి అయిన జనం ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకున్నారు . యాసంగి వరి పంటలు చేతికొచ్చే సమయంలో వర్షం ప్రారంభం కావడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

# గుమ్లాపూర్ గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన

## -జువ్వడి కృష్ణ రావు

**సూర్య కోరుట్ల రూరల్**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో ప్రారంభించిన రాష్ట్రా సీనియర్



కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణారావు ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన ప్రజల ఉన్నతి కోసం కృషి చేస్తుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా సన్నబియాన్ని రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి ఇస్తుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీలో దేశం లోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు.అదేవిధంగా గుమ్లాపూర్ గ్రామంలోని అంబెడ్కర్ సంఘ భవనం యొక్క ప్రహరీ గోడ నిర్మాణానికి 2 లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజాం, బి.సి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినిపల్లి సత్యం రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగని శంకర్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు సూరినేని అరుణ్ రావు, ఉషాకోలా పరమేశ్వర్, కొత్తపల్లి శంకర్ , భైకం గంగామల్లయ్య,మంద రంజిత్, మంద వెంకటేష్, కుర్మ రాజు, అడ్లగట్టు సురేష్, మంకాళి రాజాం, తెడ్డు గంగారాం, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి

## -సేఫ్టీ జి.ఎం కె.రఘు కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని బెల్లంపల్లి రీజనల్ సేఫ్టీ జి.ఎం కె.రఘు కుమార్ అన్నారు. మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ లో వీడియో



కాన్ఫరెన్స్ ద్వారా సేఫ్టీ రివ్యూ మీటింగ్ జి.ఎం సేఫ్టీ కార్పొరేట్ నిర్వహించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ బెల్లంపల్లి రీజనల్ సేఫ్టీ జి.ఎం కె.రఘు కుమార్ హాజరై మాట్లాడారు. ఎలక్ట్రికల్ /మెకానికల్ /డిపార్ట్మెంట్, గనులకు సంబంధించి తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఎల్లప్పుడు రక్షణతో కూడిన ఉత్పత్తి ని సాధించడానికి ప్రతి ఒక్కరు సమిష్టి కృషి చేయాలని వారు అన్నారు. మందమర్రి ఏరియా కి సంబంధించిన అన్ని డిపార్ట్మెంట్ల యొక్క సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, అన్ని గనుల సేఫ్టీ ఆఫీసర్లు, అన్ని డిపార్ట్మెంట్ల ఇంజనీర్లు పిట్ ఇంజనీర్లు, ఏరియా స్టోర్, ఏరియా వర్క్ షాప్,132 కే.వీ, రామకృష్ణాపూర్, సి.హెచ్.పి సబ్ స్టేషన్ హెచ్.ఓ.డి లు, పాల్గొన్నారు.

# పెనాల్టీ సిస్టం తగ్గింపు పై హర్షం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో సివిల్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఒక్కరోజు డ్యూటీ కి రాకపోతే 720 రూపాయలు రికవరీ చేయడానికి నిరసిస్తూ అన్ని కార్మిక



సంఘాల విన్నపం మేరకు మరియు ప్రత్యేకంగా ఆర్జీ-3 డివిజన్ లో టెండర్ కాలపరిమితి ముగిసిన తర్వాత తిరిగి యాజమాన్యం టెండర్లు పిలిచినప్పటికీ వాటిని టెండర్ లో పాల్గొనకుండా కాంట్రాక్టర్లు సహకరించడం, అదే విధంగా టెండరు లేక ఓసీపీ-1,2 ప్రాజెక్ట్ లలోని కొంతమంది కార్మికులు దానికి సహకరించడం వల్ల యాజమాన్యంపై ఒత్తిడి పెరిగి పెనాల్టీ సిస్టం 25 శాతం తగ్గిస్తూ సర్కులర్ జారీ చేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి సిఎన్ఎండి బలరాం కి, డైరెక్టర్ (పి.పి) కొప్పుల వెంకటేశ్వర్లు కి, ఎల్. వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్) లకు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. అదే విధంగా ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు ని ఓసిపి-1,2 ప్రాజెక్ట్ లలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, నాయకులు పి.రాయల్స్, పి.రమేష్, జి.లింగన్న, ఎం.ఓదెలు, సంపత్, సురేష్, సది, రాజమౌళి, ఎస్ కె.ఇమామ్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయముతో బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదంకు కృషి చేయాలి

## - బీసీ సాధికారిత సంఘం నేత పొలాస నరేందర్

**సూర్య, వేములవాడ**



పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లులు చట్టబద్ధంగా, శాస్త్రీయంగా ఆమోదం పొందేవరకు అఖిలపక్ష నేతలతో ఢిల్లీలో మకాం పెట్టాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం పోలాస నరేందర్ అఖిల పక్షం నేతలకు విజ్ఞప్తి చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన రాష్ట్ర ప్రభుత్వంకు,అఖిలపక్ష శాసనసభ్యులకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం పక్షాన మరొక మారు పొలాస నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లులు పార్లమెంట్లో చట్టబద్ధంగా,శాస్త్రీయంగా ఆమోదం పొందాల్సి ఉన్నదని,రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి బీసీ రిజర్వేషన్ బిల్లులకు చట్టబద్ధత కల్పించాల్సి ఉన్నదనీ, అందుకు గాను కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ రిజర్వేషన్ బిల్లులు పార్లమెంట్లో ఆమోదించాలని కోరుతూ నిన్న బుధవారం ఢిల్లీలో బీసీల పోరుగర్జన పేరిట ధర్నాను నిర్వహించారని, ధర్నాలో గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి శ ఏనుముల రేవంత్ రెడ్డితో పాటుగా,పలువురు ఎంపీలు, ప్రభుత్వ విప్ లు,ఎమ్మెల్యేలు, పలు బీసీ సంఘాల నేతలు పాల్గొన డం చాల సంతోషమని పొలాస నరేందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో, శాసన మండలిలో ఆమోదముకై ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లులను అఖిలపక్ష పార్టీల ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు సమన్వయంతో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని మరొకమారు నరేం దర్ గుర్తు చేస్తూ,అదే విధంగా పార్లమెంట్లో కూడ బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదంపొందేలాగ కృషిచేయాలని,అన్ని రాజకీయపార్టీల నేతలను సమన్వయపరుస్తూ ముందుకు వెళ్లాలని, అందుకు గౌరవ ముఖ్య మంత్రి సారథ్యం వహించాలని,అఖిలపక్ష నేతలను డిల్లీకి తీసుకు వెళ్ళి ప్రధానిని, కేంద్ర మంత్రులను,ఎంపీలను, వివిధ రాష్ట్రాలకు చెందిన నేతలను కలిసి సమన్వయ పరుస్తూ పార్లమెంట్లో బిల్లు ఆమోదం పొందే వరకు ఢిల్లీలోనే మకాం పెట్టాలని గౌరవ ముఖ్య మంత్రితో పాటుగా అఖిలపక్ష రాజకీయ పార్టీల ప్రతినిదులను పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.బీసీ రిజర్వేషన్ల బిల్లులు పార్లమెంట్లో ఆమోదం పొందాలని,రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తుందని, బీసీల రిజర్వేషన్ విషయంలో రాష్ట్రాలకే పూర్తిగా అధికారం ఉందని కేంద్ర ప్రభుత్వంలో ఉన్నవారు ప్రకటనలు చేస్తున్నారని నరేందర్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలులో బీసీలను తప్పుదారి పట్టించేందుకు, బీసీ కులాల మధ్యన చిచ్చుపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, బీసీలు ఐక్యంగా,పట్టుదలతో ఉండి,బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేసి బీసీ రిజర్వేషన్ బిల్లులు సాధించుకోవాలని బీసీ సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు. తమిళనాడు మాదిరిగా తొమ్మిదో షెడ్యూల్లో బిల్లును చేర్చాలంటే ముందు గవర్నర్ ఆమోదం అవసరమని కొందరు రాష్ట్ర రాజకీయ పార్టీల నేతలు ప్రకటనలు చేస్తున్నారని,బీసీ రిజర్వేషన్ల బిల్లులు అమలులో రాష్ట్ర ప్రభుత్వం, అఖిలపక్ష నేతలు ఏకాభిప్రాయంతో, సమన్వయంతో పనిచేసి చట్టబద్ధంగా,శాస్త్రీయంగా బీసీ రిజర్వేషన్లు అమలులో చిత్త శుద్ధితో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సమ్మెను విఛ్చిన్నం చేస్తే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం

## - ముశం రమేష్

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రభుత్వ ఉత్పత్తి చేస్తున్న మహిళా స్వయం సహాయక సంఘంలోని మహిళల చీరలకు, పాలిస్టర్ వస్త్రానికి కూలి నిర్ణయించకుంటే ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధమని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్ అన్నారు.బతుకమ్మ చీరల పథకం కంటే గొప్పగా పవర్లూమ్ కార్మికులకు ఉపాధి కల్పిస్తామని రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక గ్రూపుల్లో ఉన్న మహిళలకు సంవత్సరానికి రెండు చీరలు చొప్పున ఒక కోటి 30 లక్షల చీరలను ఉత్పత్తి చేయిస్తామని దీనిద్వారా కార్మికులకు 365 రోజులు ఉపాధి దొరుకుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని గత ప్రభుత్వాని కంటే మెరుగైన ఆదాయం లభిస్తుందని,ఆత్మహత్యలు,వలసలను నివారిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి చీరల ఉత్పత్తిని ప్రారంభించారు.ప్రభుత్వం వద్ద చీరల ఉత్పత్తికి అనుమతి తెచ్చుకున్న యాజమాన్యాలకు ప్రభుత్వం రేటును నిర్ణయించిందని, పవర్లూమ్, వార్పిన్, వై పని కార్మికులకు కూలిని రేటును ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్ణయించ లేదని అన్నారు.గతంలో కంటే తక్కువ కూలిని ఇస్తున్నారని,కార్మికులకు మెరుగైన వేతనాల కోసం కాకుండా యాజమాన్యాల జేబులు నింపడం కోసమే చీరల పథకాన్ని ప్రవేశపెట్టి నట్టుగా ఉందే తప్ప కార్మికుల కోసం కాదని అన్నారు.కార్మిక వర్గానికి,పాలిస్టర్ వస్త్రానికి కూలినీ,10 శాతం యారన్ సబ్సిడీ అందించాలని అనేక రోజులుగా ప్రభుత్వాన్ని యజమాన్యాన్ని కోరడం జరిగిందని, కార్మికుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడంతో కార్మికులు గత రెండు రోజులుగా సమ్మెకు వెళ్లడం జరిగిందని అన్నారు. యాజమాన్యాలకు తొత్తుగా మారిన ప్రభుత్వం సమ్మెను విచ్చిన్నం చేయడం కోసం పోలీసులను రంగంలోకి దింపి కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,సమ్మెలో కార్మికులకు మద్దతుగా నిలిచిన నాయకులను అరెస్టు చేసి కేసులు పెడతామని పోలీసులు బెదిరిస్తున్నారని అన్నారు. ప్రజా పాలన అంటున్న ప్రభుత్వం కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే కూలీ రేట్లను పెంచాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని కార్మికుల ఐక్యతను దెబ్బతీసి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే సామూహికంగా ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.అరెస్ట్ అయిన వారిలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, గణేష్, సిరిమల సత్యం,ఒగ్గు గణేష్, నక్క దేవదాస్,గుండు రమేష్, సబ్బం చంద్రకాంత్, బెజిగం సురేష్,ఎలిగేటి శ్రీనివాస్, ఏక్కలిదేవి జగదీష్,ఉడుత రవి,మచ్చ వేణు,బొట్ల వెంకటేశం తదితరులు ఉన్నారు.

# ప్రతి పేదింటికి సర్కారు సన్న బియ్యమందిచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా

**సూర్య కోనరావుపేట**



ప్రతి పేదింటికి సన్న బియ్యం అందించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం నూతన పథకానికి శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు.గురువారం కోనరావుపేట మండలం మంగళపల్లిలోని రేషన్ దుకాణంలో రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదోళ్ళు సన్నబియ్యం తినాలనే ముఖ్య ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకు వచ్చిందన్నారు. పేదలకు రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం ఇస్తామని అన్ని ప్రధాన పార్టీలు ఎన్నో ఏళ్లుగా చెబుతూనే వచ్చాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి అని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుండి క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి 24 లక్షల టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేసిందని చెప్పారు. వాటిని మిల్లింగ్ చేయించి, వచ్చిన బియ్యాన్ని రేషన్ లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, పేద ప్రజాలక్ సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ఆరీఫ్ ఫాష, పంచాయితీ కార్యదర్శి రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాదవేణి బాలరాజు, అవురం సురేష్, ఉప్పుల శేఖర్, ఉప్పుల పర్శరాములు, ఉప్పుల మల్లేశం, మొగిలిపాల మల్లేశం, బాధినేని శేఖర్, వెలిశాల శ్రీనివాస్, మహిళలు, గ్రామస్థులు ఉన్నారు.

# కేసీఆర్ కలిసిన చల్మెడ

**సూర్య, వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర ప్రధాత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని గురువారం వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మర్యాద పూర్వకంగా కలిసి వేములవాడ రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో కెసిఆర్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో చల్మెడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నిర్వహణ నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో సన్నాహక సమావేశాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించి, పలు కీలక అంశాలు చర్చించారు.

# కాంగ్రెస్ అగ్రనేతలతో ప్రభుత్వ విప్ భేటీ

**సూర్య, వేములవాడ**



ఢిల్లిలో సోనియా గాంధీని, రాహుల్ గాంధీని మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల,ఎంపీలతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ శాసన సభలో చట్టం చేయడం పట్ల ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - ఎంఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి

**సూర్య రుద్రంగి**



ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలోని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యాన్ని నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. దేశంలో ఎక్కడ లేని మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందించి కడుపునిండా భోజనం పెట్టాలన్నది ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఇంతటి సాహసోపేత నిర్ణయం తీసుకోవడం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ కొమురె శంకర్, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, పల్లి గంగాధర్, తర్రె లింగం, మాడిశెట్టి అభిలాష్, గండి అశోక్, యాదయ్య, దాసరి గంగారాజం, పూదరి మహిపాల్, దయ్యాల శ్రీనివాస్, ఎర్రం అరవింద్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పాదయాత్ర

**సూర్య, వేములవాడ**



వేములవాడ విలీన గ్రామమైన 5,6 వార్డులలో జై భీమ్ జై బాపు జై సమిధన్ పాదయాత్రను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జీ అవేజ్, వేములవాడ ఇన్చార్జ్ చంద్రకళ మాట్లాడుతూ బిజెపి,బిఆర్ఎస్‌లు రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నాయని వారన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అధికార ఖర్చు 15 నెలల అవుతుందనీ,15 నెలల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కాంగ్రె స్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్, పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కూరగాయల కొమురయ్య,చిలువేరి శ్రీనివాస్,బొజ్జ భారతి,నాగుల విష్ణు,శ్రీనివాస్,పీర్ మహ్మద్,నాగుల రాము, పుల్కం రాజు,ముప్పిడి శ్రీధర్,కోయల్ కార్ మస్తాన్,అరుణ్ తేజ చారి, అంబాటి చందు,కొలకాని రాజు,అప్పనపల్లి నరేష్,కొక్కుల బాలు,నేరెళ్ల శ్రీధర్, షాహిద్, మైలారం రాము, కుమ్మరి శేఖర్, తదితరులు ఉన్నారు.

# కలగా మిగిలిన కెనాల్ కాల్వలు

## - పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
## - కెనాల్ పనులను వెంటనే ప్రారంభించి సాగునీరు అందించాలి

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం సుందరగిరిలో సాగునీరు లేక చేతికి వచ్చిన వరి పంట ఎండిపోవడంతో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎండిన వరి పంటలను పరిశీలించి,బాధిత రైతు పెసరి సంపత్ కుటుంబ సభ్యులను ఓదార్చాను.ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ మాట్లాడుతూ చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు సుందరగిరి,గాగిరెడ్డిపల్లె, నవాబుపేట,లంబాడిపల్లె తదితర గ్రామాల్లో అప్పులు చేసి రైతులు వరి, మొక్కజొన్న పంటలు సాగు చేస్తే సాగునీరు అందక చేతి కచ్చే సమయంలో ఎండిపోయా యని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.గత



బిఆర్ ఎస్ 10సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రాజెక్టులను పూర్తి చేయలేక పోయిందని మండి పడ్డారు.బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వల్లే నేడు రైతన్నల పంటలు ఎండుతున్నాయని అన్నారు.

**- ఏండిన వరి పంటను చూపిస్తున్న రైతులు..**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15నెలలు కావస్తున్న ఇప్పటివరకు కెనాల్ పనులను ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి ఆయా గ్రామాల్లో కెనాల్ పనులను త్వరితగిన ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు.మండలంలో ఎండిపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులచే సర్వే చేయించి వరి పంటకు 40వేలు,మొక్కజొన్న పంటకు 30వేలు నష్టపరిహారం ఇవ్వాలని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షులు జీల హరీష్ యాదవ్,మండల ప్రధాన తాళ్లపల్లి రవీందర్,కంది సంపత్,పెసరి పర్శరాములు, పెసరి రాజయ్య, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలు పెంచాలి...

## - అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దేశంలోని సమాజం క్షమించదు
## - సుందరగిరి, కొండాపూర్ గ్రామాల్లోని పాదయాత్రలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం సుందరగిరి, కొండాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్,వడియాల సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను పెద్ద ఎత్తున నిర్వహించారు.గ్రామాల్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాలకు, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చేస్తున్న దుశ్చర్యలను ప్రజలకు వివరించారు. రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై శాన్విందాన్ నినాదానికి దేశవ్యాప్తంగా పిలుపునిచ్చినట్లు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. దేశ రాజ్యాంగం





అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గ్రామ,మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి భారతీయదేవి, మహమ్మద్ కుదుబుద్దిన్, సత్యనారాయణ రెడ్డి,దాసరి ప్రవీణ్ కుమార్ నేత,వంగర మల్లేశం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు అందెమేకల పర్శరాములు,మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,గ్రామ శాఖ అధ్యక్షులు వడియాల సుధాకర్ రెడ్డి,ఎనగందుల లక్ష్మణ్,పుదరి వేణు గౌడ్,నాయకులు మార్క రాజు గౌడ్,ఎనగందుల సురేందర్,గంధం చంద్రయ్య,రెడ్డి యాదగిరి, బోయిని వంశీకృష్ణ,వడియాల సంతోష్ రెడ్డి,కతా తిరుపతి,సందీప్ రెడ్డి,పోతరవేణి యాదగిరి,బుర్ర కుమారస్వామి, మతంగి సతీష్,వేమునూరు సత్యనారాయణ,మర్రి సంపత్, సబ్బని రమేష్, ఎనగందుల శివకుమార్,సబ్బని సంపత్,శ్రీమూర్తి శ్రీనివాస్,జీల శ్రీకాంత్ యాదవ్,బట్టు శ్రీనివాస్, ఎనగందుల ప్రశాంత్,తులాయిల సుధాకర్,పలు గ్రామాల కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదవాడి కడుపు నింపడానిక్టై సన్న బియ్యం పథకం

### - సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ టాప్

**సూర్య, జమ్మికుంట రూరల్**



పేదవాడి కడుపు నింపడానిక్టై సన్న బియ్యం పథకం ప్రారంభించడం జరిగిందని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు పేర్కొన్నారు. జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్న బియ్యం పథకాన్ని రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని, ప్రతి రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందజేస్తామని అన్నారు. బిజెపి ఎంపిలు ప్రభుత్వం పైన, సన్న బియ్యం పంపిణీ గురించి తప్పుడు మాటలు మానుకుని దమ్ముంటే బిజెపి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల ప్రశాంత్, ఓరుగంటి రవీందర్ రావు, గుడిపాటి సత్య నారాయణ రెడ్డి, ఉమ్మడి సందీప్, కావటి తిరుపతి, జంగం నాగరాజు, బోలవేనా సంపత్,బోలవేన సారయ్య,పర్లపల్లి అభిలాష్ పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నిక కోసం పోటాపోటి నామినేషన్లు

**సూర్య, హుజురాబాద్**

ప్రతిష్టాత్మకమైన హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 11న ఉండడంతో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవుల కోసం పోటాపోటీగా నామినేషన్లు దాఖలయ్యాయని బార్ అసోసియేషన్ ఆడ్ హాక్ కమిటి సభ్యులు నల్ల భూమి రెడ్డి, కంకణాల అమరేందర్ రెడ్డి, సికె. జేమ్స్, నక్క సత్య నారాయణలు తెలిపారు. అధ్యక్ష పదవి కోసం యతిపతి అరుణ్ కుమార్, బండి కళాధర్లు, ప్రధాన కార్యదర్శి పదవి కోసం బండి రమేష్, ఎర్రోళ్ల రమేష్, కామని సమ్మయ్య దాఖలు చేసినట్లు వారు తెలిపారు. కాగా ఉపాధ్యక్షులుగా నూతల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా పి. రాజేష్, గ్రంథాలయ కార్యదర్శిగా చౌడమల్ల భాను కిరణ్, కోశాధికారిగా బి.కుమారస్వామి, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరిగా ఇరుమండ్ల జయపాల్, సీనియర్ ఈసీ మెంబర్ గా బండి రవీందర్, జూనియర్ ఈసి మెంబర్గా టి.రవి, మహిళ ఈసీ మెంబర్గా సి.శిరీషలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు తెలిపారు.

## మంత్రి పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**



హైదరాబాద్లోని మాసబ్ ట్యాంక్ వద్ద గల నైస్ హాస్పిటల్లో నెల రోజులకు పైగా చికిత్స పొందుతున్న రామగిరి తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్ కుమారుడు మహేష్ కూతురుని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వారితో పాటుగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు టి. తిరుపతి యాదవ్ ఉన్నారు.

## అంబేద్కర్‌ను అవమానపరచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరం

### - సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి
### - రేకుర్తి, విద్యానగర్‌లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్ర సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి మెయిన్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమై 17,18,19,20,39 డివిజన్ల మీదుగా కొనసాగించి విద్యానగర్ వాటర్ ట్యాంక్ వద్ద ముగిసింది.ఈ సందర్భంగా పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ మహాత్ముడిప్రాధాన్యత తగ్గించే విధంగా బిజెపి ప్రవర్తిస్తుందని అదే విధంగా పార్లమెంట్ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి వ్యతిరేకంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల్లోకి పాదయాత్ర ద్వారా వెళ్తున్నామని అన్నారు.ఈ పాదయాత్రలో కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,st సెల్ శ్రవణ్ నాయక్, SC సెల్ కొరివి అరుణ్ కుమార్,బాలబాద్రి శంకర్, జక్కుల మల్లేశం, బోనాల శ్రీనివాస్, ఎండీ చాంద్,బబ్లు వర్మ, నర్స గౌడ్, వరాల నర్సయ్య,అస్తపురం రమేష్, గన్ను మహేందర్ రెడ్డి,అస్తపురం తిరుమల, వెన్నం రజిత రెడ్డి, జూపాక సుదర్శన్,కాంపెల్లి కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు

**సూర్య, చొప్పదండి**



భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన విప్లవ వీరుడు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దోడ్డి కొమరయ్య 98 జయంతి వేడుకలు చొప్పదండి పట్టణంలోని కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కురుమ యువజన సంఘం అధ్యక్షులు జిట్ట కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. హైదరాబాదులోని ట్యాంక్ బాండ్ పై దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాజన్నల రాజు, నీట్టు మునేష్, గుంటి రాజశేఖర్, గుంటి బీరయ్య, కాచు మల్లయ్య, బండారి అనిల్, జిట్ట నాగార్జున బండారి సతీష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శాశ్వతుడైన భగవంతుడి ఛాయలోకి చేరడం శ్రేష్ఠం

### - వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సేద తీర్చడం నీడ స్వభావం. దాన్ని నమ్ముకోవడం అవివేకమని, వెలుగు మీద ఆధారపడే నీడను నమ్ముకోవడం కన్నా, శాశ్వతుడైన భగవంతుడి చాయలోకి చేరడం శ్రేష్ఠమని నగునూర్ శ్రీదుర్గాభవానీ ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అన్నారు. కరీంనగర్ నగునూర్లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదా పీఠాధీశ్వరులు, జగద్గురులు శ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామిజీ వారి 75వ పర్వ వర్ధంతి (పుట్టిన రోజు) పురస్కారించుకుని గురువారం ఆయుష్ష హెూమం, సౌందర్య లహరి పారాయణం, అమ్మవారికి, జగద్గురువులకు 108 మంగళ హారతులతో నీరాజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాత్మిక ప్రసంగం చేస్తు సేద తీర్చడం నీడ స్వభావమని, దాన్ని నమ్ముకోవడం అంత అవివేకం మరొకటి ఉండదన్నారు. వెలుగు మీద ఆధారపడే నీడను నమ్ముకోవడం కన్నా శ్యాశ్వతుడైన భగవంతుడి ఛాయలోకి చేరడం శ్రేష్ఠమన్నారరు. యవ్వనం, జీవితం, ఐశ్వర్యం, మనసు, నీడ, పాలకుల ప్రేమ ఇవి చంచలమైనవి అయినప్పటికి శాశ్వతమైనవిగా నమ్ముతారని కాని వీటిని తాత్కాలికమైనవని గ్రహించి జాగ్రత్తగా మెలగాలన్నారు. రాశిపోసిన బియ్యంలో చెయ్యి పెట్టినవారికి పిడికెడు బియ్యమే దక్కినట్లు ఎవరికి ఎంత యోగమున్నంత మేరకే దక్కుతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి వేములవాడ ద్రోణాచారి, ఆలయ నిర్వహణ కమిటి బాధ్యులు రాచమల్ల ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్, తొడుపునూరి వేణుగోపాల్, ప్రసాద్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు చెల్లించండి,రాయితీలను పొందండి

**సూర్య,రాయికల్**

2025బి26ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 30వరకు ఇంటి పన్ను చెల్లింపు చేసేవారికి ఐదు శాతం రాయితీ ని ప్రభుత్వం కల్పించినదని రాయికల్ మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్ తెలిపారు.రాయికల్ పట్టణం లోని ప్రజలు ఇంటి పన్ను సకాలంలో చెల్లించి రాయితీ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు.మున్సిపాలిటీ అభివృద్ధి కి పన్ను చెల్లింపు దారులు సహకరించాలని తెలియజేస్తూ



గురువారం మున్సిపల్ సిబ్బంది వారు ఇంటింటా ఇంటి పన్ను వసూలు కార్యక్రమం ప్రారంభిం చారు.ఇందులో భాగంగా నాగారం వీధిలో ఇంటి పన్ను చెల్లింపు చేసిన చెరుకు పల్లవి కి పన్ను చెల్లింపు రశీదును అందజేశారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాయికల్ పట్టణం లో ముందుగా పన్ను చెల్లింపు చేసిన చెరుకు పల్లవి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి,ఆర్ఐ అశోక్, బిల్ కలెక్టర్లు మందుల ప్రసాద్,దుబ్బ రాజ్ కుమార్ బి.నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ “విరించి-2025”వార్షికోత్సవ వేడుకలను గురువారం ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ పాఠశాలల్లో వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల





లోని ప్రతిభ పాటవాలు వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. విద్యార్థుల చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,సోషల్ మీడియాలకు బానిసలు కాకుండా తగు జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న,ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యమని అన్నారు.వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు పలు సందేశాత్మకమైన సాంస్కృతిక కార్యక్ర మాలు,డ్యాన్సులు,కరాటే, పౌరాణిక దేశభక్తి నృత్యాలతో పలువురిని అబ్బురపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### దివ్య పుట్టినరోజు సందర్భంగా

## అనాథ వృద్ధులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బహుజన ఏకలవ్య ఫౌండేషన్ ఉపాధ్యక్షు రాలు దొడ్డపనేని దివ్య పుట్టినరోజు సందర్భం గా గురువారం స్థానిక వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆశ్రమ వాసులకు నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వీర మాధవ్, బహుజన ఏకలవ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పుష్ప రాజయ్య, ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్ పాల్గొని దివ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాంఘిక సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావాలని వారు సూచించారు.ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తాను భవిష్యత్తులో మరింత మంది నిరుపేదలకు సహాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన ఏకలవ్య ఫౌండేషన్ నాయకులు పాల్గొన్నారు.

### కురుమపల్లి లో ఘనంగా

## దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలు

**సూర్య గంగాధర**



గంగాధర మండలం లోని ర్యాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కురుమ పల్లిలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు కురుమ కులస్తుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. బానిస త్వం బంధు అయినదన్నారు. ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుసాగారు దొరల గడీలను వదిలి వెళ్ళిపోయినారన్నారు. మహనీయును ప్రాణ త్యాగమే మనం ఈ రోజు స్వేచ్ఛగా జీవిస్తున్నామ న్నారు.ఈ కార్యక్రమానికి అట్ల రాజి రెడ్డి,దానె ఓదెలు,మొట్టె ఓదెలు, కొమురయ్య,జడ కమలాకర్, విజయకుమార్మెట్టె భీరయ్య ,జడ బక్కయ్య ,దానె ఓదెలు,ఎగుర్ల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం కేంద్రానివే

**సూర్య మల్లాపూర్**



కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని రాష్ట్రప్రభుత్వం ఇస్తున్నట్లు ప్రచారం చేస్తోందని మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలం లోని ఆయా గ్రామాల రేషన్ షాప్ ల వద్ద గురువారం భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫ్లేక్సీ లను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న 6కిలోల సన్న బియ్యంలో 5కిలోల నిధులు కేంద్రాని వే..1కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రజలు గమనిం చాలని అవగాహన కల్పించారు. ప్రజల క్షేమం కోరేది కేంద్ర ప్రభుత్వమేనని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు

### ఆయుర్వేదిక్ మందుల కంపెనీ

## యజమానికి రూ 15,000 జరిమానా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

హర్యానా రాష్ట్రంకు చెందిన లెవిక్ హెల్త్ కేర్ అనే కంపెనీ యజమానికి రూ 15000 జరిమానా లేదా ఒక నెల జైలు శిక్ష విధిస్తూ జగిత్యాల మొదటి అదనపు న్యాయమూర్తి టి. జితేందర్ గురువారం తీర్పు చెప్పినట్లు జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి.ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మే 2024 లో తనిఖీల్లో భాగంగా “స్టోన్ లాక్ సిరప్” అనే ఆయుర్వేదిక్ మందు లేబుల్ పై తప్పుదోవ పట్టించే ఆరోగ్య వాదనలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ మేరకు కంపెనీ యజమాన్యంపై డ్రగ్స్ & మ్యాజిక్ రెమెడీస్ చట్టం 1954 ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా ఈ కేసులో వాదనలు విన్న మొదటి అదనపు న్యాయమూర్తి తీర్పు చెప్పినట్లు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ వివరించారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ

**సూర్య కరీంనగర్ టౌన్**



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూలీ పని చేసుకునే గుడిసె ప్రాంతాల్లో నివసించే వారికి సంహిత రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర సరుకులు, పిల్లలకి వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. మానసారెడ్డి సత్యజిత్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ హనురూపు పాల్గొనడం జరిగింది.

## సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

**సూర్య మల్లాపూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ ద్వారా సన్నబియ్యం పథకం దేశానికే ఆదర్శమని మండలంలోని సిరిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం సిర్పూర్ గ్రామంలోని రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేదలకు సన్న బియ్యం పంపిణీ వరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్ట్

## విద్యార్థి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలలో ఎంపిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అల్ఫోర్స్ జెన్ నెక్స్ట్ వావిలాలపల్లి కరీంనగర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్ సాత్విక్ మహారాష్ట్ర లోని పర్బన్ జిల్లాలో ప్రతిష్టా త్మకంగా జరుగుతున్న 4వ ఫేడరేషన్ కప్-ఆల్ ఇండియా నేషనల్ సాఫ్ట్ బేస్ బాల్ పోటీలలో ఎంపిక కావడంతో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులతో పాటు విద్యార్థులు క్రీడారంగం లో కూడా రాణించడం హర్షణీయమైన కొనియాడారు. చదువులతో పాటు ఆటలను ప్రోత్సహించడంలో అల్ఫోర్స్ ఎప్పుడు ముందుటుంది అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఇటువంటి ప్రతిష్టాత్మకమైన ఆటలతో విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## కొత్తపల్లి ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలంలోని రేకుర్తిలో గల విజయపురి కాలనీలో పిట్టల సత్యనారాయణ తండ్రి కొండయ్య వారు నివాసం ఉంటున్న గృహంపై చెట్టు విరిగబడింది. వారి కుటుంబానికి చాలా నష్టం వాటిల్లడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతూ ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దుర్గ మారుతి పిట్టల సత్యనారాయణ, కొండయ్య, గోదావరి చంద్రయ్య ,పి.కృష్ణ ,జాడి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా హాకీ సంఘం అఫిషియేటింగ్ కార్యదర్శిగా తారిఖ్ అలీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ అఫీషియేటింగ్ సెక్రెటరీగా కరీంనగర్ కి చెందిన మహ్మద్ తారీఖ్ అలీని నియమించినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సర్దార్ సురేందర్ సింగ్ తెలిపారు. సీనియర్ హాకీ క్రీడాకారునిగా హమీద్ లెవెన్ హాకీ ఫిట్నెస్ క్లబ్ కార్యదర్శిగా, విశేష అనుభవం ఉన్న తారీఖ్ అలీ నియామకం ఈ నెల నుండి రానున్న రెండు సంవత్సరాల వరకు కొనసాగనున్నట్లు చెప్పారు. తెలంగాణ హాకీ ఆదేశానుసారంగా తారీఖ్ అలీ పర్యవేక్షణలో జిల్లాలో హాకీ క్రీడాభివృద్ధి కార్యకలాపాల నిర్వహణతో పాటు రాష్ట్రస్థాయిలో పాల్గొనే సబ్ జూనియర్, జూనియర్ , సీనియర్ పురుషులు, మహిళల విభాగంలో కరీంనగర్ జిల్లా జట్లను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. అఫీషియేటింగ్ సెక్రెటరీగా నియామకమైన తారిఖ్ అలీని జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ రవీందర్ సింగ్ తెలంగాణ రాష్ట్ర హాకీ సంఘం కోశాధికారిని కళ్యాణి తో సహా జిల్లా హాకీ అసోసియేషన్ బాధ్యులు టి.రాజేంద్రప్రసాద్, టి. శ్రీనివాస్, అజీమ్ ,రాజు, కిర్పాల్ సింగ్ , మహమ్మద్ అన్వర్ ఉల్ హక్, మహమ్మద్ ఖలీద్ హుస్సేన్ , సందీప్ సింగ్, ఫారూఖ్, జైపాల్ సింగ్ తదితరులు అభినందించారు.

## ఆస్తిపన్ను వసూలులో రాష్ట్రంలో 6 స్థానంలో కోరుట్ల మున్సిపాలిటీ

**సూర్య కోరుట్ల నియోజకవర్గం**



రాష్ట్రంలో ఆస్తి పన్ను వసూలులో టాప్ 6లో స్థానంలో కోరుట్ల మున్సిపాలిటీ నిలిచినందుకు కోరుట్ల కమిషనర్ మారుతి ప్రసాద్ C.D.M.A చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. కోరుట్ల ఆస్తిపన్ను వసూల్లో 89.82% శాతం వసూలు చేసి రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలిచింది

# ప్రతి రేషన్ షాప్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రేషన్ షాప్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని, సన్నబియ్యం కార్యక్రమం యొక్క ప్రవేశపెట్టిన పూర్తి ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కే దక్కాలని రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అన్నారు. ప్రతి పేదవాడి ఇంట్లో సన్నబియ్యం వండాలి, కడుపునిండా అన్నం తినాలనే ఉద్దేశంతో ఈ సన్న బియ్యం సబ్సిడీని పూర్తిగా కేంద్రమే భరిస్తుందని అన్నారు. ఒక వ్యక్తికి పోసే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోల బియ్యం సబ్సిడీని కేంద్రమే భరిస్తుందని, కేవలం కొద్దో గొప్పో సబ్సిడీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. ఇది అబద్ధం అయితే కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎంతో దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కరోనా సమయం అప్పటినుండి గత ఐదు సంవత్సరాలుగా



పేదలకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని, రాష్ట్రంలోని గ్రామ గ్రామాన రేషన్ షాపుల వద్ద ప్రధానమంత్రి మోడీ ఫోటో పెట్టాలని, తప్పకుండా ప్రోటోకాల్ పాటించాలని డిమాండ్ చేశారు. ప్రోటోకాల్ పాటించని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అన్ని పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మారుస్తూ ప్రజలను మోసం చేస్తుందని, అందులో భాగంగానే ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్లు అనే పేరు పెట్టి తప్పుదోవ పట్టిస్తుందన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని, ఇదంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల రాజు, బిజెపి నాయకులు కందుల రమేష్, చిదురాల శివ, నాంసాని మహేష్, గసిరెడ్డి నాగరాజు, మైద%శీ% సందీప్, తదితరులు పాల్గొన్నారు.

**కమాన్ పూర్ లో....**

ప్రతి రేషన్ షాప్ లలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటాన్ని లో పెట్టాలని కమాన్పూర్ తహసీల్దార్ కి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్ట శంకర్, జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సదానందం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది.. సంగీతం శ్రీనివాస్

**సూర్య, సిరిసిల్ల టౌన్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం బిజెపి రాష్ట్రాల్లో అమలు చేసినా తర్వాతే బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డి గోపి మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యవర్గ సభ్యులు సంగీతం శ్రీనివాస్ అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ నిన్నటి రోజు పొన్నం ప్రభాకర్ పై బిజెపి నాయకులు రెడ్డబోయిన గోపి చేసిన వ్యాఖ్యలను ఖండించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని ఒక్క తెలంగాణలో మాత్రమే అమలవుతుందని దీనిని గోపి గుర్తించాలని హితము పలికారు.ఆహార భద్రత కింద ఏ



ప్రభుత్వం ఉన్న ఆయా రాష్ట్రాలకు రావాల్సిన బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాల్సిందేనని అన్నారు.ఎంపీగా గెలిచిన బండి సంజయ్ 6 ఏళ్లలో ఈ ప్రాంతానికి ఎన్ని నిధులు తెచ్చాడో అభివృద్ధి ఏం చేశాడో శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బిజెపి చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.గతంలో ఐదు సంవత్సరాలు పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధిని నిరూపిస్తామని సవాల్ విసిరారు.దొరల గడీలను బద్దలు కొట్టింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రమేనని,ఈ విషయం తెలియక గోపి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నాడని ఇంకోసారి కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరా దేవరాజు,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు,వెంగల అశోక్, రెడ్డిమల్ల భాను,శ్రీరామ్ వెంకటేశం,పోగుల దేవరాజు రెడ్డి,చుక్క శేఖర్,చిన్నం శ్రీనివాస్,పైసా ఆంజనేయులు,ఆకేన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్రియాల గనిలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గని మేనేజర్ జనార్ధన్ కి గురువారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) నాయకులు వినతి పత్రం అందచేశారు. కార్మికులకు వేసవికాలం దృష్ట్యా ఆర్ఓ ప్లాంట్ కెపాసిటీ పెంచి ఇంకా రెండు రిఫ్రిజిరేటర్ లను ఏర్పాటు చేయాలనీ, గనిలో 62 లెవెల్ 17 డిప్ నుంచి 20 డిప్ వరకు సరైన నడకదారి లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, కావున వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని, కార్మికులకు ల్యాంప్ రూమ్ పక్కనే పని చేయకుండా ఉన్న స్నానాలు గదులను మరమ్మత్తులు చేసి వెంటనే అందరూ స్నానాలు చేసే విధంగా షవర్స్ ఏర్పాటు చేయాలని, సర్ఫేస్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్మికుడికి యూజీ/సర్ఫేస్ అని తేడా లేకుండా మజ్జిగ ప్యాకెట్స్ ఇవ్వాలని, గని పైన ఎల్లవేళలా ఒక అంబులెన్స్, డాక్టర్ ను అందుబాటులో ఉంచాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3, ఏపీఎ ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, బ్రాంచ్ కార్యదర్శి రౌత్ రమేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి కందుల మహేష్, నాయకులు మినుగు సంతోష్, వి.సురేష్, అంకటి వెంకటసాయిలు పాల్గొన్నారు.



# గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం సిర్సపల్లి, వెంకటరావుపల్లి గ్రామాలలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కోసం పాటుపడే పార్టీ అని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు నడుం కట్టాలని అన్నారు. ఈ యాత్రలో టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్, నాయకులు మిడిదొడ్డి శ్రీనివాస్, మిడిదొడ్డి రాజు, వేల్పుల విజయ్ కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 27వ వార్డు అధ్యక్షునిగా శ్రీనివాస్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పట్టణంలోని మామిండ్లవాడకు చెందిన కుడికాల శ్రీనివాస్ లు జిల్లా పార్టీ నాయకత్వంకు ఎంపిక చేశారు. 27వ వార్డులో పార్టీ బలోపేతానికి తాను కృషి చేస్తానని, తనకు పదవి వచ్చేలా కృషి చేసిన ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.





# క్షయ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్స్ అందజేత

**సూర్య, ఇల్లందకుంట**

జిల్లా క్షయ నియంత్రణ సంస్థ, జమ్మికుంట టిబి యూనిట్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో టిబి మందులు వాడుతున్న వారికి నీక్షయ్ పోషణ యోజన పథకంలో భాగంగా పోషకాహారం నిమిత్తం నెలకు రూ 1000, వీటితో పాటు అదనంగా ఈ నెల న్యూట్రీషన్ కిట్స్ లను (నిత్యావసర సరుకులు) అందించామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసీదాస్ మాట్లాడుతూ సరియిన టిబి మందులు పూర్తి కోర్సు 6 నెలలు వాడితేనే టిబి వ్యాది పూర్తిగా నయం అవుతుందని, ప్రభుత్వం అందించే ఉచిత మందులతో పాటు నెలకు రూ1000, నుట్రిషన్ కిట్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసీదాస్ తో పాటు డాక్టర్ కళ్యాణ్, సిహెచ్ఓ శ్యామల, సూపర్వైజర్ శ్రీనివాస్, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి, స్టాఫ్ నర్స్ మానస, ఎన్జీవో నుండి తిరుపతి పాల్గొన్నారు

# ప్రజాపాలనలో ముందస్తు అరెస్టులు.

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**



చలో HCU కార్యక్రమం కి తరలి వెళ్తున్నారనే ముందస్తు సమాచారం తో gdk 2 టౌన్ పోలీసులు ఉదయం 6:00 గంటల సమయంలో బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (HCU) భూములను కాపాడేందుకు పోరాడుతున్న విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేయడం దేనికి సంకేతం ఇది విద్యార్థి హక్కులపై దాడి ఇది అధికార దుర్వినియోగం క్యాంపస్లో 400 ఎకరాల భూమిని ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయగా లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నావ న్నారు ఇప్పటికయినా ప్రభుత్వం భూముల వేలాన్ని ఆపి HCUభూములను పరిరక్షించాలని అన్నారు అరెస్ట్ అయిన వారిలో బీజేపీ నాయకులు ఆకుల శశి కుమార్,అయిలవేని అనిల్ కుమార్.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ద్వే యం

## - మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి

**సూర్య, మల్యాల**



పేదల సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి అన్నారు గురువారం మల్యాల మండలం కొండగట్టులో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యాన్ని నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా చైర్మన్ మల్లేశ్వరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి ముత్యం పేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి మ్యాక లక్ష్మణ కోలకాని మారుతి పొన్నం సాయి గౌడ్ గుర్రం మల్లేశం పులి అంజయ్య గౌడ్ పాల్గొన్నారు

# సింగరేణి లో "లాంగ్ స్టాండింగ్" అధికారుల వివరాలు సేకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో దీర్ఘకాలికంగా ఒకే చోట పనిచేస్తున్న అధికారుల వివరాల సేకరణలో యాజమాన్యం నిమగ్నమైంది. 10 సంవత్సరాలు ఒకే చోట పనిచేస్తున్న అధికారులను గుర్తించే ప్రయత్నం లో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. వారిని గుర్తించి విడతల వారీగా బదిలీ చేయడానికి యాజమాన్యం నిర్ణయించినట్లు తెలిసింది.

## పదోన్నతిపై బదిలీ అవుతున్న అధికారులకు

# ఆత్మీయ వీడ్కోలు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–1 ప్రాజెక్ట్ లో పనిచేస్తు పదోన్నతిపై బదిలీ అవుతున్న అధికారులను గని ఉద్యోగులు ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఓసీపీ–1 ప్రాజెక్ట్ లోని సైట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సింగరేణి సంస్థ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారంగా ఆర్జీ–2 డివిజన్ ఓసిపి–3 ప్రాజెక్ట్ అధికారిగా ఓసీపి–1 మేనేజర్ ఉదయ్ హరిజన్, ఎల్లందు ఏరియా కోయగూడెం ఓసిపి–2 మేనేజరుగా గని రక్షణాధికారి పేరాల శ్రీనివాస రావు పదోన్నతిపై బదిలీ అవుతున్న సందర్భంగా గని ఉద్యోగులు ఆత్మీయ సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. అలాగే గని మేనేజరుగా ఆర్జీ–1 జీడీకే–1 ఇంక్లైన్ నుంచి బదిలీపై వచ్చిన దురిశెట్టి రమేష్ ని పూల బొకేతో స్వాగతిస్తూ ముగ్గురు అధికారులను ఒకే వేదికలో శాలువాలతో పలు సెక్షన్ ల ఉద్యోగుల తోపాటు, అధికారుల సంఘం, ప్రాతినిధ్య, గుర్తింపు యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించి మాట్లాడారు. ప్రాజెక్టు అధికారిగా వెళుతున్న ఉదయ్ హరిజన్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఏడు సంవత్సరాలు మేనేజర్ గా పని చేసే అవకాశం ఇచ్చిన గని ఉద్యోగులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం వార్షిక లక్ష్యం చేధించి, అన్యూవల్ సేఫ్టీ కాంపిటీషన్లో ఉత్తమ గనిగా ఎంపిక అయ్యేటట్లు, కేంద్ర ప్రభుత్వంచే ఫైవ్ స్టార్ రేటింగ్ గనిగా ఎంపిక అవ్వడానికి పనిచేసి పేరు తెచ్చి నా జీవిత కాలం మర్చిపోలేని తృప్తినిచ్చిన ఉద్యోగులందరికీ రుణపడి ఉంటానని, ఓసీ1 గని ఉద్యోగులతో నాకు సొంత ఇంటి ఫీలింగ్ ఉందని సంతోషకరమైన మాటలను వ్యక్తం చేశారు. రక్షణ అధికారిగా పనిచేసిన పేరాల శ్రీనివాస రావు మాట్లాడుతూ ఏడు మాసాల పాటు పనిచేసి ఓసి1 గని నుండి ఎంతో నేర్చుకోవడం జరిగిందని సింగరేణిలో ఓసి1 క్రమశిక్షణ గని అన్నారు. నూతన మేనేజరుగా బాధ్యతలు చేపట్టిన దురిశెట్టి రమేష్ గారు మాట్లాడుతూ గత అధికారులకు సహకరించి పేరు తెచ్చి వార్షిక లక్ష్యాన్ని రక్షణతో సాధించుటకు అందరూ సహకరించాలని కోరారు. గని ప్రాజెక్ట్ అధికారి జంగేటి రాజశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగుల ఒదరూ రక్షతో పనిచేస్తూ ఎస్ఓపిల ప్రకారంగా నడుచుకుంటూ ఎప్పటిలాగానే నూతన మేనేజర్ సహకరించి ఉత్పత్తికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో హెచ్ ఓడి జి.వి.సత్యనారా యణ, అధికారులు శ్రీనివాస్, బండ సమ్మయ్య, ఫోర్మెన్స్ ఆర్. రాజేందర్, మురళీధర్, కాంతాల కిషన్ రెడ్డి, అజ్మీరా బికన్, జక్కుల దామోదర్, అధికారుల సంఘం ప్రతినిధి ఎల్ వినాయక్, ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, గని ఐఎన్టియుసి పిట్ కార్యదర్శి వెంకట స్వామి గౌడ్, ఏఐటియుసి పిట్ కార్యదర్శి దుగ్యాల తిరుపతిరావు, సంక్షేమ అధికారి సాయి కృష్ణ గని ఉద్యోగులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసీతారామస్వామి శోభయాత్ర

## -రామనామస్మరణతో మార్మోగిన పురవీధులు -మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు

**సూర్య,కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీరామాంజనేయ సేవా సమితి అధ్వర్యంలో శ్రీసీతారామస్వామి శోభయాత్రను శ్రీరామాంజనేయ దీక్షపరులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో అత్యంత సుందరంగా ముస్తాబు చేసిన వాహనంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆశీనులు చేశారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా స్వాములు, భక్తులు భజనసంకీర్తనలతో శోభయాత్ర అద్భుతం ముందుకుసాగించారు. మహిళలు ఒక్క పొద్దులతో స్వామివారికి మంగళహారులతో స్వాగతం పలికి పూజలు చేశారు. అర్చకులు తిరునహరి కృష్ణ మహిళలకు ఆశీర్వాదం అందించడంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రధాన కూడళ్లలో డీజే పాటలతో శ్రీరామంజనేయ స్వాములు కోలాటాలడగా వీధులన్నీ భక్తి పారవశ్యంతో మునిగిపోయాయి. ఇక్కడ 70మందికి పైగా శ్రీరామంజనేయ దీక్షాపరులు పాల్గొన్నారు.

### వీర్నాపల్లి మండలంలో జాతీయ బీసీ

## సంక్షేమ సంఘం మండలస్థాయి విస్తృత సమావేశం

**సూర్య, వీర్నపల్లి**



వీర్నాపల్లి మండలంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు సూచన మేరకు గురువారం వీర్నాపల్లి మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో మండలం లో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు వచ్చారు. ఈ సందర్భంగా పర్శరాములు మాట్లాడుతూ. బీసీ లకు చట్ట సభల్లో ప్రత్యేక రిజర్వేషన్ ఏర్పాటు చెయ్యాలి, అదేవిదంగా కేంద్రం లో బీసీ ల కు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చెయ్యాలి. బీసీ ల కు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో 42 శాతం బిల్లు కేంద్రం ఆమోదం తెలుపలని కోరారు. లేని యెడల బీసీ ఉద్యమం ఢిల్లీ స్థాయి లో చేపట్టడానికి వెనుకడమని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ముఖ్య సలహాదారులు దేశరాజు సత్తయ్య, అర్జున్ మండల అధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్,సోషల్ మీడియా వారియర్స్ గడ్డం నరేష్, వన్ పల్లి గొల్ల రాములు ,గర్జనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశం, ఉపాధ్యక్షులు ఎలగందుల చిరంజీవి, అడవి పదిర గ్రామ శాఖ అధ్యక్షులు బాజిగారి రాజు, మెరుగు మహేష్ ,వీర్నపల్లి మండల కోశాధికారి దేశరాజ్ తిరుపతి, కార్యదర్శి మహేందర్ గౌడ్, కళాకారుల మండల అధ్యక్షులు నేరెళ్ల ముత్యం, తౌటు మహేష్, దేశరాజు నరేందర్ ,పిట్ల కాజీ బాబు, మండల ఉపాధ్యక్షులు సిర్ల శ్రీనివాస్, జక్కుల శ్రీకాంత్, మోహన్ ,దేశరాజు దేవయ్య, తదితరులు బిసి నాయకులు పాల్గొన్నారు.

## పెనాల్టీ సిస్టం తగ్గింపు పై హర్షం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో సివిల్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఒక్కరోజు డ్యూటీ కి రాకపోతే 720 రూపాయలు రికవరీ చేయడానికి నిరసిస్తూ అన్ని కార్మిక సంఘాల విన్నపం మేరకు మరియు ప్రత్యేకంగా ఆర్జీ–3 డివిజన్ లో టెండర్ కాలపరిమితి ముగిసిన తర్వాత తిరిగి యాజ మాన్యం టెండర్లు పిలిచినప్పటికీ వాటిని టెండర్ లో పాల్గొనకుండా కాంట్రాక్టర్లు సహకరించడం, అదే విధంగా టెండరు లేక ఓసీపీ–1,2 ప్రాజెక్ట్ లలోని కొంతమంది కార్మికులు దానికి సహకరించడం వల్ల యాజమాన్యంపై ఒత్తిడి పెరిగి పెనాల్టీ సిస్టం 25 శాతం తగ్గిస్తూ సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూని యన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి సిఎండి బలరాం కి, డైరెక్టర్ (పి.పి) కొప్పుల వెంకటేశ్వర్లు కి, ఎల్. వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్) లకు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. అదే విధంగా ఆర్జీ–3 జిఎం నరేంద్ర సుధాకరరావు ని ఓసిపి–1,2 ప్రాజెక్ట్ లలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, నాయకులు పి.రాయల్స్, పి.రమేష్, జి.లింగన్న, ఎం.ఓదెలు, సంపత్, సురేష్, సది, రాజమౌళి, ఎస్ కె.ఇమామ్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరుములు మెరుపులతో వర్షం

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గురువారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది.నిన్న మొన్నటి వరకు ఎండతో ఉక్కిరి బిక్కిరి అయిన జనం ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకున్నారు . యాసంగి వరి పంటలు చేతికొచ్చే సమయంలో వర్షం ప్రారంభం కావడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

## కేంద్ర ప్రభుత్వమే ఉచిత రేషన్ అందిస్తుంది

**సూర్య కోనరావుపేట**



కేంద్ర ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని ఉచితంగా అందజేస్తుందని బిజెపి మండల నాయకుడు మాజీ ఎంపీటీసీ బీజేపీ నాయకురాలు కోనేటి రేణుక అన్నారు.గురువారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....రేషన్ డీలర్లు ప్రతి లబ్ధిదారునికి ప్రింట్ తీసి ఇవ్వాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ఒక్కరికి 5 కిలోల రేషన్ బియ్యాన్ని అందిస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో ఇచ్చి మొత్తం తామే ఇస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటకున్నారు. నరేంద్ర మోడీ ప్రతి ఒక్కరికి ఉచిత రేషన్ బియ్యం అందజేయాలని ఉద్దేశంతో కరోనా తో బాధపడుతున్న ప్రజలకు సహాయంగా అప్పటి నుండి దేశమంతా ఉచిత రేషన్ అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుమ్మరి దిలీప్,రమేష్, బొల్లం శ్రీనివాస్,శ్రీనివాస్,నాగరాజు, బీజేవైఎం నాయకులు ప్రశాంత్,గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడు గ్రామంలో యువ కౌలురైతు ఆత్మహత్య

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో యువ కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోనికి వెళితే సిరిసిడు గ్రామానికి చెందిన యువ కౌలు రైతు వంగ మధు (28) చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి బ్రతుకుతెరువుకై 3 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తి పంటను వేశాడు. కానీ అది ఆశించినంత దిగుబడి రాలేదు, మరలా ఏసంగిలో మొక్కజొన్న పంటను వేయగా ఆశించినంత దిగుబడి రాదేమోనని, పంట పెట్టుబడి కొరకు చేసిన 4 లక్షల అప్పును తీర్చలేనని మనస్థాపం చెంది ఆదివారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడగా హుటా హుటిన అతనిని జమ్మికుంట లోని ప్రవేట్ హాస్పిటల్లో చేర్పించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మరణించాడని అతని అన్న వంగ రజనీకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇల్లందకుంట ఎస్సై రాజుకుమార్ తెలిపారు.

## అడవి పందుల దాడిలో వరి పంట ధ్వంసం

**సూర్య,కోనరావుపేట**

ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి పందులు దాడి చేయడంతో పంటలు ధ్వంసం అయ్యాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ శివారులోని వరి పంటలపై అడవి పందులు దాడి చేశాయి. గ్రామానికి చెందిన రైతులు మల్యాల సుమన్, మాదాసు లక్ష్మీరాజం లు వరి పంట సాగు చేయగా గత రెండు మూడు రోజులుగా అడవి పందులు దాడిలో సుమారు 2 ఎకరాల్లో వరి పంట ధ్వంసం అయిందని రైతులు వాపోయారు. ప్రతి ఏటా అడవి పందులు దాడి చేసి పంటలను ధ్వంసం చేస్తున్నాయని, అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి అడవిపందుల నివారణకు చర్యలు తీసుకోవాలని లేదంటే నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాలని రైతులకు కోరుతున్నారు

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**సూర్య మల్యాల**



తెలంగాణ సాయుధ రైతన్న పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య 93వ జయంతి వేడుకలు సందర్భంగామల్యాల మండల కేంద్రంలో మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆస్తిపన్ను వసూలలో రాష్ట్రంలో 6 స్థానంలో కోరుట్ల మున్సిపాలిటీ

**సూర్య కోరుట్ల నియోజకవర్గం**

రాష్ట్రంలో ఆస్తి పన్ను వసూలలో టాప్ 6లో స్థానంలో కోరుట్ల మున్సిపాలిటీ నిలిచినందుకు కోరుట్ల కమిషనర్ మారుతి ప్రసాద్ C.D.M.A చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. కోరుట్ల ఆస్తిపన్ను వసూల్లో 89.82% శాతం వసూలు చేసి రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలిచింది